## ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి

తమ ఉద్దేశ్యమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం అమరావతిలోని సచివాలయంలో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. సంపద సృష్టించి పేదలకు పంచాలన్నారు. సమర్థ నాయకత్వం ఉంటేనే అది సాధ్యమవుతోందని ఆయన స్పష్టం చేశారు. గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుక బడిపోయామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. రేపటికి మన ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు అవుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు అంగీకరించలేదని.. అందుకే మనపై విశ్వాసం పెట్టుకొని భారీ మద్దతు ఇచ్చారన్నారు. అలాగే ఇప్పటికే ఏడు శ్వేత పత్రాలు ఇచ్చామని వివరించారు. అదే విధంగా స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని నిర్దేశించుకొన్నామన్నారు. 15 శాతం వృద్ధి రేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. అప్పులు సైతం తీర్చాలన్నారు. వనరులు అవేనని.. అధికారులు సైతం వాళ్లేనని.. కానీ వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత అవసరమని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు.. మంత్రులతోపాటు ఉన్నతాధికారులక ఉద్బోద చేశారు.

## తులసిబాబు బెయిల్ పిటిషన్.. నిర్ణయం ఆ రోజే వెల్లడిస్తామని చెప్పిన హైకోర్టు

పిటిషన్ పై హైకోర్ట్‌లో వాదనలు ముగిసాయి. ఫిబ్రవరి 14న నిర్ణయం వెల్లడిస్తామని న్యాయస్థానం ప్రకటించింది. అప్పటి వైసీపీ ఎంపీ రఘురామ కృష్ణంరాజుపై సీఐడీ కార్యాలయంలో థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కేసులో కామేపల్లి తులసి బాబు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తులసి బాబు గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్నారు. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తులసిబాబు ఈ నెల 8న అరెస్టు అయ్యాడు. అరెస్ట్ అనంతరం అతడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో తనకు బెయిల్ ఇవ్వాలని నిందితుడు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ కేసులో రఘురామ ఇంప్లీడ్ పిటిషన్ వేయగా అందుకు న్యాయస్థానం అనుమతించింది. ఇదిలా ఉంటే, రఘురామకృష్ణంరాజుపై కస్టోడియల్ టార్చర్ చేసినా ఎలాంటి గాయాలు లేవని మెడికల్ రిపోర్ట్ మార్చారని గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో అరెస్ట్ కాకుండా సుప్రీంకోర్టులో ఆరు వారాల పాటు ప్రభావతి ఊరట పొందారు. ఇటీవల ఎస్పీ కార్యాలయంలో ఆమె విచారణకు హాజరైయ్యారు.

## బీజేపీలో చేరిన మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి సభావత్ విజయ

మాజీ ఎంపీ సీతారాం నాయక్, బీజేపీ ఎస్‌టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డా. కల్యాణ్ నాయక్ నేతృత్వంలో తాజాగా ఇద్దరు కాంగ్రెస్ నాయకులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఢిల్లీలోని తన నివాసంలో పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సభావత్ శ్రీనివాస్ నాయక్, మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి సభావత్ విజయ ఉన్నారు. కష్టపడి పనిచేస్తే తప్పక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కార్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలకు ఆకర్షితులై కమలం పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఇక రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అరుణ మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు పథకం తప్పితే, కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీ కూడా సరిగా అమలు కావడం లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇటీవల చేపట్టిన కులగణన తప్పులతడకగా ఉందని విమర్శించారు. బీసీ జనాభాను తక్కువ చేసి చూపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అరుణ జోస్యం చెప్పారు.

## ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు కుటుంబంతో సహా వచ్చిన ముఖేశ్ అంబానీ

అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకకు హాజరయ్యారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో వచ్చిన వారు, అక్కడి నుంచి కారులో ప్రయాగ్‌రాజ్ చేరుకున్నారు. కుటుంబమంతా కలిసి పడవలో ప్రయాణించారు. త్రివేణి సంగమానికి చేరుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమంలో వైరల్ అయ్యాయి. కుంభమేళాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, పలువురు కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ముగింపు దశకు వస్తున్న నేపథ్యంలో భక్తుల తాకిడి పెరిగింది. 350 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్, సివనీ, కట్నీ, మైహర్, సాత్న, రివా జిల్లాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. 50 కిలోమీటర్ల దూరం వెళ్లడానికి కూడా పది నుంచి పన్నెండు గంటలు పడుతోంది. త్రివేణి సంగమంలో ఇప్పటి వరకు 44 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారులు తెలిపారు.

## జైల్లో పెడతామని బెదిరిస్తున్నా రేవంత్ రెడ్డితో పోరాటం చేస్తున్నాం: కేటీఆర్

పోలీసులను అడ్డం పెట్టుకొని ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వారి కుట్రల్ని బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకుంటారని అన్నారు. ఖమ్మం జిల్లాలో 2014 తర్వాత బీఆర్ఎస్ ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. పువ్వాడ అజయ్ వంటి నాయకులు ఓడిపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రత్యేక రాజకీయ సమీకరణాల కారణంగా పార్టీ ఓడిపోయిందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లోనే ఉంటోందన్నారు. ఖమ్మంలో ఇటీవల వరదలు వస్తే అందరికీ పువ్వాడ అజయ్ గుర్తుకువచ్చాడన్నారు. వరదల సమయంలో జిల్లా మంత్రుల వల్ల పైసా ఉపయోగం కనిపించలేదని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకపోవడంతో ఎంతో నష్టపోయామనే అభిప్రాయంతో తెలంగాణ ప్రజలు ఉన్నారని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. త్వరలో తాను ఖమ్మంలో పర్యటిస్తానని కేటీఆర్ అన్నారు.

## హీటెక్కిన జిహెచ్ఎంసి రాజకీయం.. బీఆర్ఎస్, బీజేపీ మాస్టర్ ప్లాన్ ఇదే..

ఈ క్రమంలోనే తమ కార్పొరేటర్లకు దిశ నిర్దేశం చేయనున్నారు. ఇటీవల బీజేపీ కార్పొరేటర్లతో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమావేశమైన సంగతి తెలిసిందే. రేపు మాజీ మంత్రి తలసాని బిఆర్ఎస్ కార్పొరేటర్లతో సమావేశం కానున్నారు. స్టాడింగ్ కమిటీలో పోటీ, మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసం పై కార్పొరేటర్లతో తలసాని చర్చించనున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ అవిశ్వాసం పెడితే తాము తీర్మానం పెట్టి తీరుతామంటున్నారు బీజేపీ కార్పొరేటర్లు. ఎల్లుండి కాంగ్రెస్ కార్పొరేటర్లతో సిటీ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ కానున్నారు. ఇదిలా ఉంటే, స్టాండింగ్ కమిటీ ఎన్నికకు నలుగురు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేశారు. బీఆర్ఎస్ నుంచి కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, అడ్డగుట్ట కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మి నామినేషన్ దాఖలు చేయగా, కాంగ్రెస్ నుంచి హిమాయత్ నగర కార్పొరేటర్ మహాలక్ష్మి గౌడ్, రామచంద్రాపురం కాంగ్రెస్ కార్పొరేటర్ పుష్ప నామినేషన్లు దాఖలు చేశారు.రిటర్నింగ్ అధికారికి కార్పొరేటర్లు తన నామినేషన్ పత్రాలను అందించారు. ఈ నెల 17 వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది. నాలుగేళ్లుగా తమకు స్టాండింగ్ కమిటీలో చోటు లేదని.. ఈసారి తప్పకుండా గెలుస్తామని కాంగ్రెస్ కార్పొరేటర్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే, పార్టీలకు అతీతంగా బీజేపీ కార్పొరేటర్లు కూడా మాకు ఓటేస్తారంటున్నారు బీఆర్ఎస్ కార్పొరేటర్లు.

## కిటకిటలాడుతున్న మీసేవ కేంద్రాలు

వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, కాబట్టి మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఇదివరకు కూడా తెలిపారు.

మీసేవ కేంద్రాలు కిటకిట

రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటును కల్పించడంతో మీసేవ కేంద్రాలు కిటకిటలాడుతున్నాయి. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని మీసేవ అధికారులను పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు ఆదేశించడంతో సోమవారం సాయంత్రం నుండి స్వీకరిస్తున్నారు. పలు మీసేవ కేంద్రాల్లో ఉదయం నుండే వరుస కట్టారు. సోమవారం రాత్రి నుండి ఈ వెబ్ సైట్ అందుబాటులోకి వచ్చినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి

జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. వీరు ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వారు ప్రయాణిస్తున్న మినీ బస్సును ఒక లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మృతులంతా హైదరాబాద్‌లోని నాచారం ప్రాంతానికి చెందిన వారిని అధికారులు తెలిపారు. జబల్‌పూర్‌లోని సిహోరా సమీపంలో ఈరోజు ఉదయం ఎనిమిదిన్నర గంటల ప్రాంతంలో సిమెంట్ లోడుతో వెళుతున్న లారీ జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో రావడంతో ఈ విషాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. బస్సులో ఉన్న మిగతా వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సిహోరా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన మినీ బస్సు రిజిస్ట్రేషన్ 'ఏపీ' అని ఉండటంతో తొలుత వీరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారని భావించారు. అయితే, మృతదేహాల వద్ద లభ్యమైన ఆధారాల ద్వారా మృతులను

# జగన్ నిర్ణయం.. రోజాకు చెక్ పెట్టేందుకేనా..

మొదటి పేజి తరువాయి

ఈ ఎన్నికల్లో పంక పార్టీ కేవలం 11 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఇక టీడీపీ నేతృత్వంలోని కూటమి పార్టీలు భారీ సీట్లతో జయకేతనం ఎగురవేశాయి. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఇక అప్పటి నుంచి వైసీపీ పతనం స్టార్ట్ అయ్యింది. ఆ పార్టీకి ఇక భవిష్యత్ లేదని భావించిన పలువురు ముఖ్య నేతలు.. వైసీపీని వీడారు. మరికొందరు వీడే ప్లాన్స్ చేసుకుంటున్నారు. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, తాజా రాజ్యసభ సభ్యులు సైతం జగన్‌కు గుడ్ బై చెప్పి.. తలోదారి చూసుకున్నారు. ఫలితంగా క్షేత్రస్థాయిలో ఆ పార్టీకి బలమైన నాయకుల కొరత ఏర్పడింది. ఇలాంటి క్రమంలో వైసీపీలో ఓ ట్విస్ట్ చోటు చేసుకుంది. సాధారణంగా ఉన్న బలాన్ని కాపాడుకోవడంతో పాటు.. కొత్త బలాన్ని తెచ్చుకోవడం కోసం ఏ పార్టీ అయినా.. ఏ రాజకీయ నాయకుడైనా ప్రయత్నిస్తారు. కానీ, వైసీపీలో మాత్రం సీన్ రివర్స్ అవుతోందట. అందుకే ఈ విసయంలో పెద్ద చర్చనీయాంశమైంది. ఇంతకాలం నేతలు తమ పొలిటికల్ కెరీర్ కోసం వైసీపీని వీడుతూ వస్తుండగా.. ఇప్పుడు వైసీపీ అధినేతే స్వయంగా కొందరిని పంపించే ప్రయత్నాలు చేస్తున్నారట. మాజీ మంత్రి రోజాను పార్టీ నుంచే సాగనంపే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది. రోజా సేవలు ఇక చాలని.. బలమైన నాయకుడు అవసరమని వైసీపీ అధినేత జగన్ భావిస్తున్నారట. ఇందులో భాగంగానే.. గాలి ముద్దు కృష్ణమ నాయుడు రెండో కుమారుడిని వైసీపీలోకి చేర్చుకునేందుకు సిద్ధమయ్యారు జగన్. యువ నాయకుడు గాలి జగదీష్.. బుధవారం నాడు జగన్ సమక్షంలో వైసీపీలో చేరే అవకాశం ఉందంటున్నారు. అయితే, ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే.. జగదీష్ చేరికపై రోజాకు



కనీస సమాచారం కూడా ఇవ్వలేదట. ఈ విషయంపైనా వైసీపీలో బిగ్ డిస్కషన్ నడుస్తోంది. నగరి నియోజకవర్గానికి రోజాను దూరం చేయాలనే.. జగన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నగరిలో రోజా ఘోరంగా ఓడిపోయింది. రోజా నాయకత్వాన్ని వైసీపీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చారు. దాని ఫలితమే.. అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె ఓటమి. గ్రామ స్థాయిలో సర్పంచ్‌ల నుంచి.. జడ్పీటీసీల వరకు చాలా మంది వైసీపీ నాయకులు రోజాని వ్యతిరేకించి.. రోజాకు వ్యతిరేకంగా పని చేశారు. ఇప్పటికీ ఆమె నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూనే ఉన్నారు. పార్టీ అధినేత జగన్‌కు రోజాపై అనేక ఫిర్యాదులు కూడా చేశారు. ఈ క్రమంలోనే.. ఇక రోజా సేవలకు సెలవు చెప్పాలని జగన్ డిసైడ్ అయ్యారట. ఇందులో భాగంగానే యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని చూస్తున్నారట. వాస్తవానికి జగన్ కష్టకాలంలో ఉన్నప్పుడు రోజా వైసీపీ కోసం చాలా ఫైట్ చేశారు. ఆయన ప్రత్యర్థులు చేసిన కామెంట్స్, విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చేశారు. ప్రత్యర్థులపై తనదైన శైలిలో ఫైర్ అవుతూ.. ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు పొందారు. మరి అలాంటి నాయకురాలిని జగన్ దూరం పెట్టాలని భావిస్తున్నట్లు వస్తున్న వార్తలు సంచలనం రేపుతున్నాయి. మరి నిజంగానే రోజాను పక్కనపెట్టే ఉద్దేశ్యంతోనే జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారా.. రోజా ప్రాధ్యాన్యతను తగ్గించి జగదీష్‌కు ప్రాధన్యతను కల్పిస్తారా.. ఒకవేళ అదే జరిగితే రోజా భవిష్యత్ ఏంటి అనేది తెలియాలంటే.. జరుగబోయే పరిణామాల కోసం వేచి చూడాల్సిందే.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తే.. కేసు నమోదు

మొదటి పేజి తరువాయి

తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళుతున్నామన్నారు. మంగళవారం అమరావతిలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరలు పెంచడానికి అనేక రకాల మద్యాన్ని తీసుకు వచ్చారని చెప్పారు. గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారని ఆయన విమర్శించారు. తాము మాత్రం రిటైలర్ మార్జిన్ 15 శాతం ఉండాలని భావించామన్నారు. తాము ప్రతి బాటిల్‌పై రూ. 10 మాత్రమే పెంచామన్నారు. గత మద్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. అవన్నీ బయటికి వస్తాయని భయపడుతున్నారని చెప్పారు. ఇక కల్లు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించామని వివరించారు. బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. అందులోభాగంగా కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవాలని చూశారని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం150 కొత్త బ్రాండ్లు తెచ్చామన్నారు. ఏ మద్యం కావాలో వారే.. ఇండెంట్ పెట్టుకొంటారని వివరించారు. గతంలో మద్యం సిండికేట్ చేసి విక్రయాలు జరిపింది వైఎస్ జగనేనని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర గుర్తు చేశారు. డిస్టలరీలపై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు. బెల్ట్ షాపులనేవి లేవని చెప్పారు. ఓ వేళ బెల్ట్ షాపులు నిర్వహిస్తే మాత్రం కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

### సీఐడీ మాజీ డీజీ పీవీ సునీల్ కుమార్‌పై



### విచారణలో కీలక పరిణామం

గత ప్రభుత్వం మద్యం తాకట్టు పెట్టి రూ. 25 వేల కోట్లు అప్పు తెచ్చారని.. అందుకు సంబంధించిన ఇంకా రూ.13 వేల కోట్లు అప్పు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రతి నెల అప్పులు ఆటోమేటిక్‌గా చెల్లింపులు చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

# భారీ రికార్డు ముంగిట టీమిండియా కెప్టెన్..

మొదటి పేజి తరువాయి

చేసిన రెండో ప్లేయర్ గా రికార్డుకెక్కుతాడు. క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, సౌరభ్ గంగూలీ, జాక్విస్ కలిస్, రికీ పాంటింగ్ లను అధిగమించి ఫాస్టెస్ట్ గా ఈ మార్క్ ను అందుకున్న ఆటగాడిగా హిట్‌మ్యాన్ చరిత్ర సృష్టిస్తాడు. ఇప్పటివరకు రోహిత్ 259 ఇన్నింగ్స్ ల్లో 10,987 పరుగులు చేశాడు. రేపు అహ్మదాబాద్ వేదికగా ఇంగ్లండ్ తో జరిగే మూడో వన్డేలో ఈ రికార్డును అందుకునే అవకాశం ఉంది. సచిన్ 259 ఇన్నింగ్స్ ల్లో ఈ మైలురాయిని అందుకోగా, పాంటింగ్ 286 ఇన్నింగ్స్ ల్లో సాధించాడు. సౌరభ్ గంగూలీ 288 ఇన్నింగ్స్ ల్లో ఈ ఫీట్ ను సాధిస్తే... జాక్విస్ కలిస్ 293 ఇన్నింగ్స్ ల్లో ఈ మైలురాయిని చేరుకున్నాడు. కాగా, ఈ అరుదైన జాబితాలో టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో ఉన్నాడు. అతను కేవలం 222 ఇన్నింగ్స్ ల్లోనే ఈ ఫీట్ ను నమోదు చేశాడు. ఇక ఇంగ్లండ్ తో జరిగిన రెండో వన్డేలో అద్భుతమైన సెంచరీ



(119)తో రోహిత్ ఫామ్‌లోకి వచ్చిన విషయం తెలిసిందే. ఇది వన్డేల్లో అతనికి 32వ శతకం కాగా... అంతర్జాతీయ క్రికెట్ లో 49వ సెంచరీ. హిట్‌మ్యాన్ మరో శతకం చేస్తే సచిన్ (100), కోహ్లీ (81) తర్వాత 50 సెంచరీలు చేసిన మూడో భారత క్రికెటర్ గా రికార్డుకెక్కుతాడు. కాగా, గత కొంతకాలంగా ఫామ్‌లేక ఇబ్బంది పడ్డ హిట్‌మ్యాన్ కు ఇంగ్లండ్ పై శతకం భారీ ఉపశమనం అని చెప్పాలి. అందులోనూ త్వరలోనే జరగనున్న కీలకమైన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు కెప్టెన్ తిరిగి గాడిలో పడడంతో అభిమానుల ఆనందానికి అవధుల్లేవు. ఇక భారత్, ఇంగ్లండ్ మూడు వన్డేల సిరీస్ విషయానికి వస్తే... ఇప్పటికే రెండు మ్యాచ్ లు జరగగా, ఈ రెండింటిలోనూ ఆతిథ్య భారతే గెలిచింది. 2-0తో సిరీస్‌ను కూడా కైవసం చేసుకుంది. దాంతో రేపు (బుధవారం) అహ్మదాబాద్ వేదికగా జరిగే మూడో వన్డే నామమాత్రంగా మారింది. అయితే, ఈ మ్యాచ్ లో కూడా గెలిచి క్లీన్ స్వీప్ చేయాలని భారత్ చూస్తూంటే.. ఆఖరి మ్యాచ్ లోనైనా గెలిచి పరువు నిలబెట్టుకోవాలని ఇంగ్లీష్ జట్టు భావిస్తోంది.

# అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

**అధికారంలోకి వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు.**

**ప్రజలకు కష్టం వస్తే బిఆర్ఎస్ నాయకుల గులాబీ దండు ఏడాది కాలంగా వారికి అండగా ఉందని స్పష్టం**

**హైదరాబాద్ నుంచి కూతవేటు దూరానికి కూడా హెలికాప్టర్లలో పోతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం**

హైదరాబాద్, ఫిబ్రవరి 11: తెలంగాణ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ క్యాడర్‌తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2014 తర్వాత ఖమ్మంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అసాధారణ అభివృద్ధి చేసిందని ఆయన గుర్తు చేశారు. పువ్వాడ అజయ్ లాంటి ఉత్సాహవంతమైన నాయకుడు ఓడిపోవడం బాధాకరమన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రత్యేక రాజకీయ సమీకరణాల కారణంగా బీఆర్ఎస్ పార్టీకి నష్టం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో ఓటమి పాలైనా కూడా ప్రజలకు కష్టం వస్తే బీఆర్ఎస్ నాయకుల గులాబీ దండు ఏడాది కాలంగా వారికి అండగా ఉందని స్పష్టం చేశారు. మ్మంలో వరదలు వస్తే ప్రజలకు పువ్వాడ అజయ్ గుర్తుకొచ్చాడన్నారు. ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎంతో కలిసి ముగ్గురు మంత్రులు ఉన్నారని.. కానీ వరదల సమయంలో వాళ్ల వల్ల ఒక్క పైసా కూడా ఉపయోగం లేదని కేటీఆర్ పెదవి విరిచారు. ఒక కుటుంబం వరద నీటిలో చిక్కుకుంటే కనీసం హెలికాప్టర్ తెప్పించి.. వారిని కాపాడాలన్న సోయి సైతం ఈ మంత్రులకు లేదని ఆయన పేర్కొన్నారు. కానీ ఎమ్మెల్యేల బర్త్ డేలు.. ఇతర పనికి మాలిన పనులకు మాత్రం మంత్రులు హైదరాబాద్ నుంచి కూతవేటు దూరానికి కూడా హెలికాప్టర్లలో పోతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద తగ్గు ముఖం పట్టిన తర్వాతే.. ఖమ్మంలో మంత్రులు పర్యటించారన్నారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి సైతం ఓపెన్ టాప్ జీపులో



చేతులు ఊపుతూ.. కాలు కింద పెట్టకుండా అటు ఇటు తిరిగి వెళ్లిపోయాడని వ్యంగ్యంగా అన్నారు.

### పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటా విచారణకు అనుమతించిన సుప్రీంకోర్టు

ప్రజలు తిడుతున్న తిట్లు వింటే పౌరుషమున్న ఎవరైనా బకెట్ నీళ్లలో దూకి చచ్చేవారని కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలను ప్రస్తావిస్తూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కానీ రేవంత్ రెడ్డికి రోషం లేదు కాబట్టి అన్ని దులుపుకొని తిరుగుతున్నాడన్నారు. మా స్కూటీ ఏమైందని కాలేజీ పిల్లలు కూడా పోస్ట్ కార్డు ఉద్యమం మొదలుపెట్టారని చెప్పారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోస పోయామని అనుకోని వర్గం ఏది ఈ రాష్ట్రంలోనే లేదని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకపోయే సరికి ఎంతో నష్టపోయామన్న భావనలో తెలంగాణలోని ప్రతి ఒక్కరూ ఉన్నారన్నారు.

### వీఐపీల భద్రత కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం

ముఖ్యమంత్రి నియోజకవర్గంలోని పనులతో పాటు తెలంగాణలోని ప్రతి పని కాంట్రాక్టు కూడా ఇవ్వాళ ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రికే దక్కుతుంది. డిప్యూటీ సీఎం 30 శాతం కమిషన్లు తీసుకొని పనులు చేస్తున్నారని సొంత పార్టీ ఎమ్మెల్యే చెప్తున్నారని విమర్శించారు. వ్యవసాయ శాఖ మంత్రి రుణమాఫీ కాలేదని చెప్తుంటే.. సీఎం మాత్రం మొత్తం రుణ మాఫీ అయిందంటారని కేటీఆర్ వ్యంగ్యంగా ఆరోపించారు. మంత్రులకి, ముఖ్యమంత్రికి శృతి లేదన్నారు. ఫలితంగా తెలంగాణ రాష్ట్రం అధోగతి పాలైందని చెప్పారు. బీసీ సోదరులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని, సబ్ ప్లాన్ అమలు చేస్తామని, లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని, ఐదు వందల శాతం బీసీ జనాభానను తగ్గించిందని మండిపడ్డారు. కేసీఆర్ చేయించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ జనాభా 51.5 శాతం ఉంటే రేవంత్ చేసిన కుల గణన సర్వేలో మాత్రం ఐదున్నర శాతం తగ్గించి 46% కి బీసీ జనాభాను చూపిస్తుందని మండిపడ్డారు. తెలంగాణలోని ప్రతి వర్గాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే అవకాశం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఏడాది కాలంగా కేసులు పెట్టి వేధిస్తున్నా.. విచారణల పేరిట పిలిచి జైల్లో పెడతామని బెదిరిస్తున్నప్పటికీ, ప్రజా సమస్యల మీద రేవంత్ రెడ్డితో కొట్లాడామని.. భవిష్యత్తులో సైతం కొట్లాడుతామని ఈ సంద్భంగా ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ హనీమూన్ టైం అయిపోయిందని ఎద్దేవా చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇస్తున్న ఓ మంత్రిని తులం బంగారం ఏమైందని మహిళలు ప్రశ్నించిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల గల్లాలు పట్టి ప్రజలు కొట్టే రోజులు దగ్గరలోనే ఉందన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల్లో ఏకగ్రీవానికి కుట్రలు చేస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. ఈ కుతంత్రాలను గులాబీ దండు అడ్డుకుంటుందని ఆయన పేర్కొన్నారు. అయితే తాను త్వరలోనే ఖమ్మంలో పర్యటిస్తానని పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టమైన హామీ ఇచ్చారు.

## ప్రయాణికుల ప్రయోజనార్థం
# రైలు సర్వీసులపై చర్యలు తీసుకోండి
### కేంద్ర రైల్వే మంత్రి కి వినతి పత్రాన్ని అందించిన ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల : కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి మరియు తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి ఢిల్లీ లో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని అలాగే కేంద్ర అణుశక్తి సహాయ మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ ని కలిసి ఈ క్రింది వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని వినతి పత్రాలు సమర్పించడం జరిగినది. - చెన్నై-అహ్మదాబాద్ మధ్య నడిచే వారపు రైలు ( రైలు నంబర్ -22919/22920) రైల్వే ప్రయాణికుల ప్రయోజనార్థం చెన్నై నుండి అహ్మదాబాద్ కు వెళ్లే రైళ్లను కడప రైల్వే స్టేషన్‌లో తప్పకుండా ఆపేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు. - ప్రస్తుతం తిరుపతి నుండి షిరిడి నగరాలకు వారానికి ఒక్కసారి రైల్ సౌకర్యం ఉంది, అలాకాకుండా భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజు తిరుపతి నుండి షిరిడీ కి రైల్ ను ఎర్పాటు చేయాలి అని కోరారు.. తదనంతరం కేంద్ర అణుశక్తి సహాయ మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ ని కలిసి యు సి ఐ ఎల్ లో నెలకొన్న సమస్యల పై తన లేక ద్వారా తెలియచేసి వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ విషయాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రయాణికుల సౌకర్యార్థంగా రైల్ సర్వీసులు నడిపిస్తామని ఎంపీ అవినాష్ రెడ్డికి హామీ ఇచ్చారు

# బీటెక్ రవి జన్మదిన అభినందన వెల్లువ
### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగు యువత- జనసేన ఇన్చార్జ్



పులివెందుల : పులివెందుల తెలుగు బిడ్డ ప్రతి ఒక్కరి ఆదర అభిమానాలు సంపాదించుకున్న పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పులివెందుల టిడిపి కార్యాలయంలో బీటెక్ రవి 55వ జన్మదిన పురస్కరించుకొని పులివెందుల పట్టణ తెలుగు యువత మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ సమ్మద్ మరియు పులివెందుల జనసేన ఇన్చార్జ్ సయ్యద్ ఉమర్ లు బీటెక్ రవిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో ఇంతటి ఆధార అభిమానం సంపాదించుకున్న బీటెక్ రవి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకోవడం జరుగుతుందని తెలియజేస్తూ పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు తెలుగు తమ్ముళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం
### లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన బీటెక్ రవి



పులివెందుల : పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి జన్మదినాన్ని పురస్కరించుకొని టిడిపి కార్యాలయంలో శుభాకాంక్షలు వెల్లువ వెల్లి విరుసగా, వాటిలో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చినటువంటి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిది సి ఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా మంజూరు అయిన 14,61,000 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేడు పులివెందుల తెలుగుదేశం కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బిటెక్ రవి. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధీ సి ఎం ఆర్ ఎఫ్ పథకం వలన నిరుపేదలకు లబ్ది చేకూరుతుంది. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం అందుతుంది. నిరుపేద ప్రజలకు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వసంతోత్సవంగా మారిన జన్మదినోత్సవం.
### బీటెక్ రవి జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న కూటమి శ్రేణులు
### బీటెక్ రవికి శుభాకాంక్షల వెల్లువ.




పులివెందుల : పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి జన్మదినోత్సవం సందర్భంగా పులివెందుల తెలుగుదేశం కార్యాలయం జనసంద్రంగా మారింది. ఆత్మీయ నేత బీటెక్ రవి జన్మదినోత్సవం వసంతోత్సవంగా మారింది.లి ప్రజానేతకు జనస్పందన వెల్లువెత్తడంతో నియోజకవర్గంలో సందడి వాతావరణం నెలకొంది. కేకుల కటింగ్ కార్యక్రమాలతో యువత కదం తొక్కింది. పులివెందులలో తమ అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు జనం క్యూ కట్టారు. నిరాడంబర జీవితాన్ని ఆస్వాదించే పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) నేడు 55వ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. నీతి, నిజాయితీతో కూడిన వ్యక్తిత్వంతో అశేషంగా అభిమానులను సంపాదించుకున్నారు. ప్రతి ఏడాదిలానే తన జన్మదిన వేడుకలను నిరాడంబరంగా జరుపుకోవడానికే బీటెక్ రవి గారు ఇష్టపడినా, పార్టీ శ్రేణులు, అభిమానులు మాత్రం భారీగా నిర్వహించడానికే మొగ్గు చూపారు. బీటెక్ రవిలి తో ఎక్కడికక్కడ కేకులు కట్ చేయించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బాణసంచా కాల్చారు. జై బీటెక్ రవి అనే నినాదంతో పులివెందుల నియోజకవర్గం మార్మోగింది. తమ అభిమాన నేత జన్మదినం సందర్భంగా సోషల్ మీడియా వేదికగా బీటెక్ రవి సైన్యం విజృంభించింది.లి సామాజిక మాధ్యమాల్లో బీటెక్ రవి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ హోరెత్తించారు. బీజేపీ, జనసేన, తెలుగుదేశం నాయకులు బీటెక్ రవి కి శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్కడికక్కడ కేకులు కట్ చేయించారు. పులివెందుల, తెలుగుదేశం కార్యాలయానికి కూటమి శ్రేణులు క్యూ కట్టారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తెదేపా కార్యాలయానికి చేరుకున్నారు. పులివెందుల తెలుగుదేశం కార్యాలయ ప్రాంగణం జనంతో కిక్కిరిసింది. అక్కడకు విచ్చేసిన ప్రతిఒక్కరూ బీటెక్ రవి ని నేరుగా కలసి, మనసారా పలకరించి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో ఫోటోలు దింగేందుకు ఎగబడ్డారు. యువత సెల్ఫీలు తీసుకున్నారు.

## కూటమి ప్రభుత్వంలో పారదర్శకంగా
# పని చేస్తాం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



బుక్కరాయసముద్రం : బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ,ఆర్డీఓ కేశవ నాయుడు ప్రజల నుండి నేరుగా దాదాపు 430 అర్జీలు స్వీకరణ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలకు వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూ సమస్యల అర్జిలే ఎక్కువ గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్లే ఎక్కడికక్కడ సమస్యలు పేరుకుపోయినాయి దళిత భూములు ఆక్రమించుకోవడం ,స్మశాన వాటికల స్థలాలు,వంకలు రహదారులు కబ్జాలు చేశారు గత ప్రభుత్వంలో ప్రభుత్వ భూములను కూడా అక్రమించుకోవడం చూశాం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పనిచేస్తాం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల మధ్యలో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే నేరుగా మండల స్థాయి అధికారుల తోపరిష్కార వేదిక గ్రామాలలో సిసి రోడ్లు ,భూముల సమస్యలు రహదారి సమస్యలను వెంటనే పరిష్కారం చూపాలి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అధికారులతో ప్రణాళికలు వేస్తున్నాం మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మించాలని అర్జి ఇవ్వడం జరిగింది ఇచ్చిన హామీ ప్రకారం అంబేద్కర్ భవనం నిర్మించి తీరుతాం అన్నారు గత ప్రభుత్వంలో ప్రజలు ఎమ్మెల్యే ను నేరుగా కలవలేకపోయం అన్నారు కానీ ఇప్పుడు ప్రజలే వచ్చి వారి సమస్యలు నేరుగా తెలియజేస్తున్నారు అన్నారు ప్రతి గ్రామంలోను సీసీ రోడ్లు నిర్మించాం కూటమి నాయకుల మీద చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖడిస్తున్న అన్నారు వచ్చిన అర్జీల పై అధికారులు ఆలస్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు

# సేయిల్ ఆధ్వర్యంలో కడప ఉక్కు పరిశ్రమను నిర్మించాల
### ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో 48 గంటల దీక్ష ప్రారంభం




కడప : విభజన చట్ట ప్రకారం కడప జిల్లాలో నిర్మించాల్సిన ఉక్కు పరిశ్రమ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు తిరిగింతవరకు ఉద్యమిస్తామని, అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు ప్రదీప్ రెడ్డి, జయవర్ధన్ లు తెలిపారు. కడప ఉక్కు పరిశ్రమకై ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 48 గంటల దీక్ష సోమవారం ఉదయం కలెక్టరేట్ వద్ద ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సల్లవుద్దీన్ దీక్షలో కూర్చున్న వారికి పూలదండ వేసి ప్రారంభించారు. అంతకుముందు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి,జయవర్ధన్, ప్రముఖ సంఘ సేవకులు




సయ్యద్ సలావుద్దీన్ , అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కార్యదర్శి సుబ్బమ్మ లు మాట్లాడుతూ... పునర్విభజన చట్ట ప్రకారము కడప జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన ఉక్కు పరిశ్రమ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వల్ల నిర్భక్షానికి గురవుతుందని , విభజన జరిగి పది సంవత్సరాలు పూర్తయినా కూడా ఉక్కు పరిశ్రమపై స్థితి గతి లేదని వారు వాపోయారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు జరిగితే రాయలసీమ జిల్లాలలోని అనేక వేల మంది నిరుద్యోగులకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఉపాధి అవకాశాలు దొరుకుతాయని కానీ అటువంటి ప్రయత్నాలు రాష్ట్ర ప్రభుత్వాలు చేయకుండా కేవలం తమ యొక్క స్వార్థ లాభ ప్రయోజనాల కోసం మాత్రమే శంకుస్థాపన వరకు పరిమితం అవుతూ నిర్మాణం విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ అవకాశాలు లేక రాయలసీమ జిల్లాల నుండి అనేక మంది నిరుద్యోగులు విదేశాలకు వెళ్తూ పొట్ట నింపుకుంటూ, జీవనం సాగిస్తున్నారని ఎన్నికలు ముందు మాత్రం మా ప్రభుత్వం వస్తే ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని చెప్పి అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాత్రం ఉక్కు పరిశ్రమ గురించి మాట్లాడే నాయకుడే లేరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ మూడు ప్రదేశాలలో శంకుస్థాపనలకు పరిమితం చేస్తూ కోట్ల రూపాయల వృధా చేస్తున్నారు తప్ప చిత్తశుద్ధితో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని ఏ ప్రభుత్వానికి లేదని వారు పేర్కొన్నారు. రాయలసీమ జిల్లాల నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఏ ఒక్కరు కూడా అసెంబ్లీలో కానీ, పార్లమెంటులో కానీ ఉక్కు పరిశ్రమపై నోరు మెదపలేని దుస్థితిలో ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన నిలబడి వెనుకబడిన రాయలసీమ కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమలు వెంటనే నిర్మించాలని లేకుంటే ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు శ్రీకారం చుట్టుతామని వారు హెచ్చరించారు. దీక్షల్లో అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కో కన్వీనర్ హిమబిందు, జిల్లా కన్వీనర్ అరుణ కుమారి , యుగంధర్ రెడ్డి, వసంత్ , అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాయలసీమ కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ దీక్షకు ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ కన్నేలూరు శంకర్, ఒరుగంటి నాగేంద్రబాబు, లోక్సత్తా నాయకులు కృష్ణ, ఆప్ కి ఆవాజ్ నాయకులు మగ్బుల్ తదితరులు మద్దతు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపిన హామీలు వెంటనే నెరవేర్చాలి
### మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి )




నల్లబెల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలని డిమాండ్ చేస్తూ స్వగ్రామామైన నల్లబెల్లిలో రైతుల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. బోనస్ హామీ బోగస్ అని తేలిపోయింది రుణమాఫీ కాక రైతు బ్రతుకు రణంగా మారింది కాంగ్రెస్ పాలనలో రైతన్నది భరోసా లేని బ్రతుకైంది వ్యవసాయ కూలీలను బానిసలుగా చూస్తున్న కాంగ్రెస్ సర్కార్ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏక కాలంలో 179 గ్రామ పంచాయితీల్లో రైతన్న నిరసనగలు తెలుపరు. రుణమాఫి,రైతుభరోసా,బోనస్,రైతుకూలి సాయం పేరుతో రైతన్నకు ధగ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్లపైకి వచ్చి రేవంత్ సర్కారుపై మెరుపు నిరసన తెలిపిన రైతులు.నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యక్షంగా నిరసనలో పాల్గొన్న 20 వేల మంది రైతులు.సర్కారు అసమర్థతను నిలదీసేందుకు కదంతొక్కిన 179 పల్లెలు. హామీలు అమలు చేయ్ లేదంటే దిగిపో అంటూ గర్జించిన రైతులు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ తో నులిపురుగులకు అడ్డుకట్ట
### -మండల వైద్యాధికారి లక్ష్మీనారాయణ





కూడేరు : ఆల్బెండజోల్ మాత్రలతో నులిపురుగులను అరికట్ట వచ్చని మండల వైద్యాధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలో చిన్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని వైద్యాధికారులు చేపట్టారు. ఉదిరిపి కొండ ప్రాథమికోన్నత పాఠశాలలో డాక్టర్ లక్ష్మీనారాయణ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగులు కడుపులో చేరడం ద్వారా రక్తహీనత ఏర్పడి ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. కాబట్టి భోజనానికి ముందు చేతులను నీటితో శుభ్రం చేసుకోవాలని లేదంటే మనం తీసుకునే ఆహారంతో పాటు మలినాలు కడుపులోకి చేరుతాయన్నారు. కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి లోకేశ్వరి, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఘనంగా బిటెక్ రవి పుట్టిన రోజు వేడుకలు




వేంపల్లె : వేంపల్లెలో ఘనంగా పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. సోమవారం టిడిపి పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో టిడిపి నేత యాసిన్, టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో కేక్ ను ఏర్పాటు చేయడంతో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అలాగే టిడిపి కార్యాలయం వద్ద టిడిపి పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో టిడిపి కార్యకర్తలు భారీ ఎత్తున ప్రాల్గోన్ని రక్తదానం చేశారు. అలాగే వృద్ధులకు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్వతీ పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు

కూడేరు : మాఘమాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని కూడేరులో ప్రసిద్ధిగాంచిన శివ పార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలో పార్వతి పరమేశ్వరుడికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా నలుమూలల నుంచి పార్వతి పరమేశ్వరుడి దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ప్రత్యేక పూజలు భక్తులు పాల్గొని జోడి లింగాలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పోనుగంటి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

## ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు
# ప్రభుత్వ స్థలం ఇవ్వాలని సిపిఐ పార్టీ పిలుపు...

కనేకల్ : కనేకల్ గ్రామంలో సోమవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనంతపురం జిల్లా కనేకల్ మండలం ఎమ్మార్వో కార్యాలయం నందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వం నుండి ఇంటి స్థలం ఇవ్వాలని మన రాష్ట్ర పార్టీ సిపిఐ పిలుపుమేరకు, కనేకల్ మండల వ్యాప్తంగా కనేకల్ సిపిఐ నాయకులు ప్రతి గ్రామము ప్రతి వాడ ప్రతి ఇంటింటికి వెళ్లి స్థలం లేని వాళ్ళని గుర్తించి వారి ద్వారా అర్జీలను రాయించుకొని స్థలం లేని వాళ్ళని తీసుకొని కనేకల్ మండలం ఎమ్మార్వో కి కనేకల్ సిపిఐ ఆధ్వర్యంలో అర్జీలను సమర్పించడం జరిగింది, ఇచ్చిన అర్జీలను వేగవంతంగా పరిశీలన చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి ఇంటి పట్టాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కనేకల్ మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్, కనేకల్ మండల సహాయ కార్యదర్శిలు ముళ్ళ శర్మాస్ వలి. ఎస్ బషీర్ అహ్మద్. కనేకల్ పట్టణ ఇన్చార్జ్ జిఎం భాష. కనేకల్ పట్టణ సహాయ కార్యదర్శి బార్ కి హనుమేష్. కనేకల్ మైనార్టీ సోదరులు టైలర్ ఇషాక్. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళ కనేకల్ మండల సహాయ కార్యదర్శి ఎం శర్మాస్ బి. కనేకల్ మండల అధ్యక్షురాలు పి హసీనా మహిళా కార్యకర్తలు సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న
# ఉమ్మడి కడప జిల్లా విద్యాశాఖ అధికారులు
### బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్




కడప : విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ఉమ్మడి కడప జిల్లా విద్యాశాఖ అధికారుల తీరు బాగాలేదని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ మండిపడ్డారు. సోమవారం ఈ సందర్భంగా జిల్లా బిజెపి కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ ప్రయివేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్య ల పై ప్రత్యేక కమిటీ వేయాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ కు బిజెవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ విజ్ఞప్తి చేశారు. కడప ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఒత్తిడి కి లోనయ్యి ఆత్మహత్య లు చేసుకుంటున్నారని ఇటీవల రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజ్, ప్రొద్దుటూరు సిబిఐటి కాలేజ్, ఇప్పుడు నారాయణ కాలేజీలలో విద్యార్థులు ఆత్మహత్య లు చేసుకున్నరన్నారు. ఎన్నో ఆశలతో వారి భవిష్యత్ కోసం అని పేద మధ్య తరగతి కుటుంబాలు లక్షలు వెచ్చించి ఫీజు లు చెల్లిస్తున్నారని కానీ ప్రయివేట్ విద్యాసంస్థలు విద్యార్థుల పై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని అందుకే వారు ఆత్మహత్య లు చేసుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం కచ్చితంగా దీనిపై స్పందించి అన్ని కాలేజీ లలో ఒత్తిడి లేకుండా సైకాలాజి సంబంధించి పిల్లల్లో అవగాహన పెంచి ఆత్మహత్య లు చేసుకోకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత కళాశాల యాజమాన్యం కు ఉందన్నారు. కడప నారాయణ విద్యాసంస్థలో 9వ తరగతి చదువుతున్న మదన్ మోహన్ రెడ్డి అనుమానాస్పద మృతి చెందటం శోచనియమని కే ఎస్ ఆర్ ఎమ్ కళాశాల వద్ద ఉన్న నారాయణ రెసిడెన్షియల్ క్యాంపస్ లో ముందు కూడా విద్యార్థులు ఆత్మహత్య లు పాల్పడ్డారన్నారు. విద్యార్థికి పల్స్ పడిపోవడంతో రిమ్స్ హాస్పిటల్కు తీసుకువచ్చామని తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం తెలిపారని ముందస్తు ఎందుకు విద్యార్థుల ఆరోగ్యం పై దృష్టి పెట్టలేదన్నారు. రిమ్స్ వద్దకు చేరేలోపే మృతి చెందినట్లు సమాచారం ఇవ్వడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జాతీయ నాయకులు బత్తుల పవన్ కుమార్ , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర, జిల్లా కోశాధికారి శ్రీకాంత్, బీజేవైఎం నాయకులు షేక్ ఇలియాజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఇమామ్ మౌజన్ లకు గౌరవ వేతనం వెంటనే చెల్లించాలి
### ఆప్ కి ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన.
### జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం.




కడప : జిల్లాలో ఉన్న ఇమామ్ మౌజన్ లకు గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని కోరుతూ సోమవారం ఆప్ కీ ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆప్ కి ఆవాజ్ జిల్లా అధ్యక్షులు షాజహాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాన్ భాష కార్యదర్శిలు సయ్యద్ మహబూబ్ సాహెబ్ సయ్యద్ మౌలా లు మాట్లాడుతూ ఇమామ్ మౌజన్ లకు దాదాపు 11 నెలల నుండి ప్రభుత్వం గౌరవేతను ఇవ్వాల్సి ఉందని నేటి వరకు ఈ గౌరవ వేతనం పేరుతో ప్రకటనలే తప్ప ఏ ఒక్కటి అమలు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మజీదులల్లో ఇమామ్ మౌజన్ లకు ప్రతి నెలా గౌరవ వేతనం కింద రూ.10వేలు, మౌజన్ల గౌరవ వేతనాన్ని రూ.5 వేల చొప్పున కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు అని వారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం జీవోను విడుదల చేశారు తప్ప. గత ప్రభుత్వంలు ప్రస్తుత ప్రభుత్వాలు వీరికి గౌరవ వేతనం ఇస్తామని దాదాపు 11 నెలలు కావస్తున్న ఇంతవరకు ఇమామ్ మౌజన్ లకు గౌరవ వేతనం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు అని వారు అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న మసీదులకు సంబంధించిన ఇమామ్ మౌజన్ లు చాలా ఇబ్బందులు పడుతున్నారు నెలనెలా ఇంటి ఖర్చులు గడవడమే ఇబ్బందిగా ఉన్నది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కడప పట్టణానికి సంబంధించినా మసీదులు దాదాపు 130 వరకు ఉన్నాయి ఇంకా కొన్ని మసీదులు వక్ఫ్ బోర్డులో చేర్చుకోవాలని దరఖాస్తులు చేసిన వారు కూడా చాలా వరకు ఉన్నాయి ఈ విధంగా జిల్లా వ్యాప్తంగా చాలా మసీదులలో ఇమామ్ మౌజన్ లకు ప్రభుత్వం కేటాయించిన గౌరవ వేతనం వెంటనే చెల్లించే విధంగా చూడాలని ఆప్ కి ఆవాజ్ జిల్లా కమిటీ కోరుకుంటున్నది. అనంతరం గ్రీన్వెల్ సెల్ లో జెసికి వినతిపత్రం అందించటం జరిగింది. ఈ సందర్భంగా జెసి స్పందిస్తూ సమాచారాన్ని రాష్ట్రం దృష్టికి తీసుకెళ్తామని ఇమామ్ మౌజన్ లకు వెంటనే గౌరవ వేతనం అందేలా సంబంధిత అధికారులతో చర్చిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆప్ కి ఆవాజ్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ శుభకతుల్లా మౌలానా కుదరతుల్లా మైనుద్దీన్ మహమ్మద్ షేక్ షావలి రమణ రఫిక్ ఖాన్ తడితొల్లు పాల్గొన్నారు.



## నారాయణ విద్యాసంస్థలు రాష్ట్ర వ్యాప్తంగా మూసి వేయాలి

### ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు



కడప : నారాయణ విద్యాసంస్థలను వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా మూసి వేయాలని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మా మిళ్ళ బాబు డిమాండ్ చేశారు. సోమవారం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కడప జిల్లాలో దాదాపు చాలా సార్లు నారాయణ విద్యా సంస్థలులో ర్యాంకులు, రావడం కన్నా, విద్యార్థులు ఎక్కువగా చనిపోతూ ఉండటం చాలా బాధాకరమని మంది పడ్డారు. ఇలాంటి సంస్థలను టిడిపి ప్రభుత్వం ప్రోత్సహించడం సిగ్గుచేటు అన్నారు.అంతేకాకుండా టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ప్రతి సారీ నారాయణ విద్యా సంస్థలలో విద్యార్థులు చనిపోవడం ఆనవాయితీ గాతయారైంది. ఈ నారాయణ విద్యా సంస్థల తీరును విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించాలి. లేకుంటే కాంగ్రెస్ పార్టీ, ఎన్ ఎస్ యు ఐ ఆద్వర్యంలో పెద్ద యెత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## వాసవి మాతకు వెండి వస్తువులు వితరణ



వేంపల్లి : వేంపల్లెలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శ్రీ వాసవి మాతకు 400 గ్రాములు వెండి ఆభరణాలు మేడా వీరభద్రయ్య ధర్మపత్ని సిద్దేశ్వరి జ్ఞాపకార్థం వారి కుమారుడు మేడా చంద్రశేఖర్ (చందు) సమర్పించారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారికి రూ.40,000/- లు విలువ చేసే వెండి అభయాలు, పాసాంకుశాలు విరాళంగా సమర్పించడం అభినందనీయమన్నారు.అనంతరం వారికి అమ్మవారి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం,అవోపా,మహిళా మండలి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు



వేంపల్లి : జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో సోమవారం ఆ పార్టీ చక్రాయ పేట మండల యువ నాయకుడు సురభి సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు స్థానిక పట్టణంలోని మదర్ థెరిస్సా ఆశ్రమంలో ఘనంగా నిర్వహిం చారు.ఇందులో వృద్ధులకు , అనాధలకు పండ్లు, బిస్కెట్లు పంచి పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ కార్యకర్తలు, రెడ్డి కిరణ్, రెడ్డి బాబు, మల్లేపల్లి నాగేంద్ర తదితరులు పాల్గొన్నట్లు రవిశంకర్ తెలిపారు

## బీటెక్ రవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు



లింగాల : పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పుట్టినరోజు వేడుకలను లింగాల మండలం కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు దేవి రెడ్డి సంజీవ రెడ్డి, టిడిపి ఇంచార్జ్ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో బీటెక్ రవి పుట్టినరోజు వేడుకలను లింగాల మండలంలో నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు సంజీవరెడ్డి మాట్లాడుతూ పులివెందుల టిడిపి ఇన్చార్జి మా రెడ్డి రవీంద్రారెడ్డి జన్మదిన సందర్భంగా లింగాల హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ కి అవసరమైన పెన్నులు పెన్సిల్లు మొదలగునవి విద్యార్థులకు అందజేశామన్నారు. మా బీటెక్ రవి అన్న ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాను ఆయన అన్నారు. లింగాల టిడిపి ఇన్చార్జ్ యమునూరు విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ బీటెక్ రవి అన్న జన్మదిన వేడుకలు సందర్భంగా లింగాల మండల కేంద్రమైన లింగాల గ్రామంలో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి టిడిపి నాయకులు,తిరుపాల్ రెడ్డి, సూర్య ప్రకాశ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శివ, సాయి, రాజగోపాల్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్)కు 57 పిటీషన్లు.



అనంతపురం: జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీర్స్ ) కార్యక్రమాన్ని స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు నిర్వహించారు. ప్రజల నుండీ అదనపు ఎస్పీ పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 57 పిటీషన్లు వచ్చాయి. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, కోర్టు మానిటరింగ్ సి.ఐ వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గత ఐదేళ్లలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా..రోడ్లు వేయలేదు

### కూటమి ప్రభుత్వం వచ్చాకే రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి

### అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యలు

### రుద్రంపేటలోని విశ్వశాంతి నగర్ లో సీసీ రోడ్డుకు భూమి పూజ

### 6 నెలల్లో 4పంచాయతీల్లో 6కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్న ఎమ్మెల్యే



అనంతపురం, : గత ఐదేళ్ల పాలనలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా, రోడ్డు వేయాలన్న ఆలోచన చేయలేదని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. సోమవారం రుద్రంపేట పంచాయతీలోని విశ్వశాంతి నగర్ లో సీసీ రోడ్డుకు ఆయన భూమి పూజ చేశారు. 20 లక్షల జడ్పీ నిధులతో ఈ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అధికారులు, స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 6నెలల్లో 4పంచాయతీల్లో 6కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గతంలో ఈ రోడ్డు గురించి వైసిపి నాయకులు పట్టించుకున్న పాపన పోలేదన్నారు. అంతే కాకుండా రుద్రంపేట-తగరకుంట మార్గంలో గత ఇదేళ్లలో అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేశామన్నారు. కేవలం 6నెలల్లోనే రోడ్డు పూర్తి చేసినట్లు వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులు నాణ్యతగా ఉండాలని సంబంధిత కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీలు, చెట్ల పెంపకం వంటివి కూడా చేయాలన్నారు. రుద్రంపేట పంచాయతీని ప్రగతి వైపు నడిపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్థలాల్ని కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు ఎమ్మెల్యే దగ్గుపాటి

### నగరపాలక సంస్థ గ్రీవెన్స్ లో ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే

### మున్సిపల్ స్థలాల కబ్జాతో పాటు పలు అంశాలపై ఫిర్యాదులు

### డ్రైనేజీ, స్ట్రీట్ లైట్ల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించాలని అధికారులకు ఆదేశం

### సెంట్రల్ పార్క్, ప్రసన్నాయపల్లి వద్ద మున్సిపల్ స్థలాల్ని స్వాధీనం చేసుకుంటాం



అనంతపురం, : అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ స్థలాలు కబ్జాపై ఎమ్మెల్యే దగ్గుబాటి సీరియస్ అయ్యారు. వెంటనే ఆక్రమించిన ప్రాంతంలో సర్వే చేయించి మున్సిపల్ స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామితో కలసి ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదుల స్వీకరించారు. అధికారులతో కలిసి ప్రతి ఒక్కరి సమస్య ఓపిగ్గా అడిగి తెలుసుకున్నారు. నగరంలోని సెంట్రల్ పార్క్ స్థలం కబ్జాకు గురైందని కొందరు ఫిర్యాదు చేయగా మరికొందరు డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, తాగునీరు వంటి సమస్యల మీద ఫిర్యాదులు చేశారు. వీటన్నింటిపై తక్షణమే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ పార్క్ స్థలం చాలా విలువైనదని దీనిని కొందరు ఆక్రమించారని వెంటనే సర్వే చేపట్టి ఆక్రమించిన స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. అలాగే ప్రసన్నాయపల్లి వద్ద ఉన్న 20 ఎకరాల స్థలం ఉందని, అది కూడా కబ్జాలకు గురైందని. దీనిని కూడా తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. ఆక్రమణలను ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. గత ఐదేళ్ల ప్రభుత్వంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసారన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఈ సమస్య తీర్చడానికి 60 ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ మంజూరైందన్నారు. అయితే అది ఇప్పటికే పూర్తైందని దీనిని త్వరలోనే అందుబాటులోకి తెస్తామని ఆయన వివరించారు. మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వివరించారు. మరోవైపు మున్సిపల్ కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

## అమెరికాలో చేనేత ఎక్స్ పోలు

### మంత్రి సవితతో చికాగో ప్రతినిధులు.



అమరావతి, : రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవితను అమెరికాలోని చికాగో రాష్ట్ర ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏప్రిల్ లో చికాగో లో పురుద్యూ యూనివర్శిటీ, జీఎస్ఏ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే జీఎస్ఏ గ్లోబల్ మిల్లిట్స్ ఎక్స్ పో లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ మేరకు మంత్రి సవితకు చికాగో ప్రభుత్వ ప్రతినిధి లా షాన్ కె.ఫోర్డ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితతో చికాగో రాష్ట్ర ప్రతినిధులు చర్చించారు. అమెరికాలో చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంపై తమవంతు సాయమందిస్తామన్నారు. ఇందుకోసం పలు రాష్ట్రాల్లో చేనేత ఎక్స్ పో లు నిర్వహిస్తామన్నారు. పురుద్యూ యూనివర్శిటీ ఆధ్వర్యంలో చేనేత వస్త్రాల డిజైన్ల తయారీపై ఆంధ్రప్రదేశ్ చేనేతలకు శిక్షణ కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, అమెరికాలో చేనేత ఎక్స్ పోల నిర్వహణపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళతామన్నారు. నేతన్నలకు నూతన డిజైనింగ్ శిక్షణివ్వడానికి ముందుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ ప్రభాకర్, డాకర్టర్ రాజీవ్, డాక్టర్ మహ్మద్ తాజ్ ముల్ హుస్సేన్, విశ్వభారతి, కె.కృష్ణమూర్తి, తిరునగరి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టి కాపాడుకుంటా - పరకాల ఎమ్మెల్యే రేవుడి ప్రకాశ్ రెడ్డి



ఆత్మకూర్ /: కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే కార్యకర్త నాయకుల కుటుంబాలను కష్టసుఖాలలో పాలుపంచుకొని గుండెల్లో పెట్టి కాపాడుకుంటామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూర్ మండలం అగ్రం పహాడ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏలియా తండ్రి అకాల మరణం విషయం తెలుసుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హుటాహుటిన సంఘటన వద్దకు చేరుకుని మృతిని పార్టీవదేహంపై పూల గుచ్చాలను పెట్టి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మీ కుటుంబానికి మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ పూజారి గోనెల నరసింహా రాములు 80 అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూజారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మీకు మీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, జాతర చైర్మన్ రమేష్, మాజీ జెడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ముద్ధం సాంబయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం స్వామి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ముద్ధం కృష్ణంరాజు, అల్వాల రవి, వాసవి భద్రారెడ్డి, ధర్మేందర్, ఉన్నారు.

## ఆగిపోయిన అన్ని పనులపై దృష్టి పెట్టండి

### నగర మేయర్ మహమ్మద్ వసీం

### అనంతపురం నగరంలో గత కొద్ది రోజుల నుంచి పూర్తిస్థాయిలో కమిషనర్లు లేకపోవడంతో పనులన్నీ ఆగిపోయాయని ఆ పనులను వెంటనే ప్రారంభించాలని మేయర్ వసీం కమీషనర్ కు సూచించారు

### సోమవారం మేయర్ ఛాంబర్ లో కమిషనర్ బాలస్వామితో సమీక్ష సమావేశం నిర్వహించారు



అనంతపురం : నగరంలోని ప్రతి వీధిలోను కుక్కలతో ఇబ్బందిగా ఉందని వెంటనే కుక్కలకు ఆపరేషన్లు చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్యము మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందన్నారు. వేసవి దగ్గర పడుతుండడంతో అందుకు సంబంధిం చినటువంటి చేపట్టిన ముందస్తు ప్రణాళికలతో ఇంజనీరింగ్ సిబ్బందిని సిద్ధం చేయాలని ఆదేశించారు. గత కౌన్సిల్ సమావేశంలో 30 ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకొని నగరంలో చెత్తను తరలించేందుకు ఆమోదించామని ఇప్పటిదాకా ట్రాక్టర్లు ఏర్పాటు చేయలేదన్నారు. 132 మంది అదనపు కార్మికులను ఎంపిక చేయాల్సి ఉండగా ఇప్పటిదాకా ఎంపిక చేయలేదని వెంటనే ఎంపిక చేసి పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలన్నారు. అనంతపురం నగరంలో చాలా పనులకు టెండర్లు పిలిచారని ఇప్పటిదాకా అవి ప్రారంభించలేదని వెంటనే పనులు ప్రారంభించి ప్రజలకు సమస్యలు తీర్చాలన్నారు. లైట్లు కొనుగోలు చేసిన ఇంకా చాలా ప్రాంతాల్లో లైట్లు ఏర్పాటు చేయలేదని లైట్లు ఏర్పాటు చేసి చీకట్లు తొలగించాలన్నారు. 2025 26 సంవత్సరానికి సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్లు అందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఆయా సెక్షన్ల అధికారులు వెంటనే సిద్ధం చేయాలని అందుకు సంబంధించిన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.

## కూటమి ప్రభుత్వంలో పారదర్శకంగా పనిచేస్తాం....ఎమ్మెల్యే బండారు శ్రావణి.



అనంతపురం : బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే,ఆర్డీఓ కేశవ నాయుడు ప్రజల నుండి నేరుగా దాదాపు 430 అర్జీలు స్వీకరణ.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలకు వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూ సమస్యల అర్జిలే ఎక్కువ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పనిచేస్తాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల మధ్యలో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే నేరుగా మండల స్థాయి అధికారులతో పరిష్కారిస్తాం. గ్రామాలలో సిసి రోడ్లు ,భూముల సమస్యలు రహదారి సమస్యలను వెంటనే పరిష్కారం చూపాలి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అధికారులతో ప్రణాళికలు వేస్తున్నాం.మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మించాలని అర్జి ఇవ్వడం జరిగింది.ఇచ్చిన హామీ ప్రకారం అంబేద్కర్ భవనం నిర్మించి తీరుతాం అన్నారు.వచ్చిన అర్జీల అధికారులు ఆలస్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

## సమాచార హక్కు పరిరక్షక సంఘం నూతన కమిటీ ఏర్పాటు



అనంతపురం : అనంతపురము జిల్లా సమాచార హక్కు పరిరక్షక సంఘం నూతన కమిటీ ఏర్పాటయిన సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని వారి క్యాంపు కార్యాలయం నందు కలవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పరిపాలన లో పారదర్శకత, అధికారులలో ప్రజల పట్ల జవాబుదారీతనం పెంచడానికి, అవినీతిని అంతం చేయడానికి ప్రజలకు ఇవ్వబడిన హక్కు సమాచార హక్కు చట్టం అని, ఆ చట్టం గురించి పూర్తి అవగాహన అధికారులకు, ప్రజలకు అందించే భాధ్యత జిల్లా సమాచార హక్కు పరిరక్షక సంఘం తీసుకోవాలని, దీనికి తనవంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలియజేస్తూ, నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేసారు. కార్యక్రమంలో ల్లా సమాచార హక్కు పరిరక్షక సంఘం గౌరవాధ్యక్షులు శ్రీ షేక్ నబిరసూల్, అధ్యక్షులు శ్రీ హొన్నురప్ప గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ షేక్ ఇమాం వాణి , ఉపాధ్యక్షులు శ్రీ కె.నబిరసూల్ గారు, శ్రీ అంకె రామలింగయ్య గారు, హేస్సేన్ పీరా, ప్రధాన కార్యదర్శి శ్రీ వీరేంద్ర ప్రసాద్, ట్రెజరర్ శ్రీ బాలన్న, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## 15 కుటుంబాలు టిడిపిలోకి చేరిక



పులివెందుల : పులివెందుల నియోజకవర్గం చిన్నరంగాపురం లో సోమవారం 15 కుటుంబాలు లిమా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బీటెక్ రవి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తుగూట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. చేరికల అనంతరం ఈరోజు బీటెక్ రవి జన్మదిన కారణంగా ఘనంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా జాతీయ రహదారుల అభివృద్ధిలో జిల్లా మహార్దశ అభివృద్ధికి కృషి చేస్తాం.

### అనంతపురం పార్లమెంట్ సభ్యులు, అంబిక లక్ష్మీనారాయణ.



అనంతపురం : ఢిల్లీలోని జాతీయ రహదారుల చైర్మన్,సంతోష్ కుమార్ యాదవ్ ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు,అంబికా లక్ష్మీనారాయ ణ,మరియు రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారులను కలుపుతూ అనేక రహదారులను మరింత విస్తరించాలని, పట్టణాలు రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నాయని వాటికి అనుగుణంగా జాతీయ రహదారులను మరింత విస్తరించాలని జిల్లాకు తగినంత నిధులు కేటాయించాలని తెలియజేశారు. ముఖ్యంగాకర్ణాటక రాష్ట్రానికి దగ్గరగా ఉన్న డి,,హిరేహాల్ మండలం నందు బ్రిడ్జ్ రీ మోడిఫికేషన్ చేసి బ్రిడ్జ అండర్ పాస్ ఏర్పాటు చేయాలని అనంతపురం - తాడపత్రి జాతీయ రహదారి,సింగనమల మండల్ మీదుగా జాతీయ రహదారిపై పెద్ద చెరువు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించాలని, తాడపత్రి- బెంగళూరు వెళ్ళు జాతీయ రహదారి, ఆలూరు కోన వద్ద సర్వీసు రోడ్డును ఏర్పాటు చేయాలని అనంతపురం పట్టణం నందు జాతీయ రహదారిని పడమర వైపు వచ్చినట్లు సిఫారసులు పంపాలని తెలియజేశారు. బళ్లారి నుంచి బొమ్మనహల్లు,కనేకల్లు క్రాస్ మీదుగా గుండ్లపల్లి క్రాస్ వరకు జాతీయ రహదారిని ఏర్పాటు చేయాలని కోరినారు. అనంతపురం జిల్లా అభివృద్ధిలో భాగంగా ఒక వైపు కర్ణాటక, బెంగళూరు, మరోవైపు రాష్ట్ర రాజధానికి, ఇంకోవైపు చెన్నైకి జాతీయ రహదారులు ఉండడం వల్ల ఇతర జిల్లాలను కలుపుతూ, ఇతర రాష్ట్రాలను కలుపుతూ కావలసినన్ని జాతీయ రహదారులను అనుమతులు మంజూరు చేయాలని రాయదుర్గం శాసనసభ్యులు,కాలవ శ్రీనివాస, అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ తో కలసి ఢిల్లీలోని జాతీయ రహదారుల చైర్మన్ కార్యాలయంలో కేంద్ర చైర్మన్ గారికి జిల్లాకు సంబంధించినటువంటి రహదారులకు అనుమతులు మరియు నిధులు కేటాయించాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి.

### -జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.




అనంతపురం, : అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు.జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 405 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన సమస్యలను ఎలాంటి ఆలస్యం కాకుండా ఎప్పటికప్పుడు నాణ్యత కలిగిన పరిష్కారం చేయాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కోపరేటివ్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోపరేటివ్స్, కోపరేటివ్ బిల్డ్ ఏ బెటర్ వరల్డ్ అనే పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి మల్లికార్జున, డిసిఓ అరుణకుమారి, డిసిసిబి సీఈవో సురేఖారాణి, డీఎల్పిఓ ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ, నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం.



అనంతపురం : జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శ్రీ శారద మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాల ,అనంతపురం నందు ,దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అనంతపురం అర్బన్ శాసన సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ అనేక పథకాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని కుటుంబం పై భారం తగ్గించుకుని ఆనందంగా జీవించాలని అలాగే నేడు కళాశాల విద్యార్థులకు కూడా మధ్యాహ్నం భోజనం ప్రవేశపెట్టిందని ఇది చాలా శుభ పరిణామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు ఆల్బెండజోల్ 400 మిల్లి గ్రాముల టాబ్లెట్ నోటి ద్వారా ఇవ్వడం జరిగినది.



తదుపరి శ్రీ బి.వినూత్న ఐఏఎస్, అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఒక సంవత్సరం వయసు నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని తెలియజేశారు .ముఖ్యంగా ప్రైవేటు విద్యా సంస్థలలోని విద్యార్థులు అందరూ అలాగే బడి బయట ఉన్న పిల్లలందరూ ఈ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అలాగే విద్యార్థులందరూ చేతుల శుభ్రత పాటించాలని ,మంచి పోషకాహారం తీసుకోవాలని జంక్ ఫుడ్ లాంటి పదార్థాలు తినడం మానుకోవాలని, శారీరక శుభ్రత పాటించాలని తద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడి చదువుపై ఏకాగ్రత పెరిగి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత కనబరుస్తారని తెలియజేశారు. ఈరోజు జిల్లాలోని 6,08,529 మంది విద్యార్థులకు ఈ ఆల్బెండజోల్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. నగరపాలక డిప్యూటీ మేయర్ శ్రీ కోగటం విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి అధ్యక్షత వహించారు. అలాగే ఈ కార్యక్రమంలో డీఈవో ప్రసాద్ బాబు, నగరపాలక కమిషనర్ శ్రీ. బాలస్వామి , హెడ్మాస్టర్ బి రమాదేవి , పిడిఐసిఐడిఎస్ వనజ అక్కమ్మ , ఎంహెచ్ఓ విష్ణుమూర్తి, కార్యక్రమం నిర్వహణ అధికారి డాక్టర్. జి. నారాయణస్వామి ,ఎం ఈ ఓ. వెంకటస్వామి డి ఈ ఐ సి మేనేజర్ రజిత , హై స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు. ఈరోజు జిల్లాలోని మొత్తం 608529 మంది పిల్లలకుగాను 596128 మంది విద్యార్థులకు అనగా 97.96% విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరిగినదని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి.

### -జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.




అనంతపురం,: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీద్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు.జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 405 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన సమస్యలను ఎలాంటి ఆలస్యం కాకుండా ఎప్పటికప్పుడు నాణ్యత కలిగిన పరిష్కారం చేయాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కోపరేటివ్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోపరేటివ్స్, కోపరేటివ్ బిల్డ్ ఏ బెటర్ వరల్డ్ అనే పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి మల్లికార్జున, డిసిఓ అరుణకుమారి, డిసిసిబి సీఈవో సురేఖారాణి, డీఎల్సిఓ ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అడవి జంతువుల వల్ల నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం.



మడకశిర, : అడవి జంతువుల వల్ల నష్టపోయిన 3 రైతులకు ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, మరియు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు. సోమవారం మడకశిర ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో వ్యవసాయ గోడౌన్ నందు పీజీఆర్ఎస్ కార్యక్రమం అనంతరం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పెనుగొండ అటవీ క్షేత్ర పరిధిలో మడకశిర నియోజకవర్గంలో వన్య ప్రాణుల వల్ల పశువులను గొర్రెలను మేకలను కోల్పోయిన రైతులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా, మరియు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు చేతుల మీదుగా రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. తిమ్మప్ప, మదన గుంట గ్రామం గుడిబండ మండలం చిరుత పులి దాడిలో మూడు సంవత్సరాలు వయసు గల ఎనుము దూడ మృతి 10,000 రూపాయలు చెక్కు.

2. శ్రీ రంగనాథ్ గుణ మోర్ బగల్ గ్రామం చిరుతపులి దాడిలో మేక మృతి 12,000 రూపాయలు చెక్

3. శ్రీ నారాయణ, కళ్ళు మర్రి గ్రామం మడకశిర మండలం చిరుత పులి దాడిలో మేక మృతి 6000 రూపాయలు చెక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, శ్రీ సత్య సాయి జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి, మాజీ ఎమ్మెల్సీ తిప్పయ్య స్వామి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి క్షేత్ర దర్శనం మహా పాప వినాశనం.



కసాపురం, : శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ప్రథమ వార్షికోత్సవాలు పురస్కరించుకొని సర్వాంగంగా సుందరుడు సృష్టి లయకారుడు ఆది ఆదిదేవుడు అయిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని మొదటి రోజు ఆలయంలో మొదటి వార్షికోత్సవ పురస్కరించుకొని అత్యంత సుందరంగా రమణీయంగా కనుల పండుగ పూల అలంకరణ విద్యుత్



కాంతలతో జరుగుతుందని తెలపడానికి సంతోషిస్తూ తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులు ఆలయ కర్త ధర్మకర్త ఇంటి నుండి స్వామి అమ్మవార్లకు నూతన వస్త్ర సమర్పణలు పూర్ణకుంభ సమ్మేళనం సన్నాయి వాయిద్యాలతో దేవాలయమునకు విచ్చేసి విశేష పూజ కార్యక్రమాలు ప్రారంభించబడినది విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం అనంతరం

### అగ్ని ప్రతిష్ట విశేష మూల మంత్ర హవనం దాన్యాధివాసం జరిగినవి

12.2.25 శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి మహా సుదర్శన హెూమం మ.4 గంటలకు లక్ష్మీనారాయణ స్వామి శాంతి కళ్యాణ మహెూత్సవం గరుడ వాహన సేవలో స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం ఊరేగింపు అత్యంత వైభవంగా జరుగును కావున భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుచున్నాము.

## ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళిలి శాఖ మంత్రి సవితమ్మ

పెనుగొండ **(కదిలించే వార్త) ఫిబ్రవరి 10 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధ్యక్షతన జరిగిన ముందస్తుగా ఏ శాఖకు ఎంత బడ్జెట్ పెండింగ్ ఉంది, ప్రస్తుతం నూతనంగా ఎంత బడ్జెట్ అవసరమవుతుంది అనే దాని పై వివిధ శాఖల మంత్రులు ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళిలి శాఖ మంత్రి సవిత

## కల్లు గీత కులాల షాపుల కేటాయింపు ప్రక్రియలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పుట్టపర్తి, :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని కల్లుగీత కులాల వారికి షాపుల ను రిజర్వు చేస్తూ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని 9 కల్లుగీత ఉపకులాల వారికి షాపులను కేటాయించే ప్రక్రియలో భాగంగా పుట్టపర్తి లోని సాయి ఆరామంలో సోమవారం ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ పాల్గొన్నారు.

### జిల్లా ఎక్సైజ్ శాఖఆధ్వర్యంలో

దరఖాస్తు దారులకు దుకాణాలు కేటాయింపు కొరకు ఏర్పాటుచేసిన కార్యక్రమం నిర్వహించారు. పూర్తి పారదర్శకత పద్ధతిలో ప్రభుత్వం నిర్దేశించిన విధానం ద్వారా జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లాటరీ ప్రక్రియను ప్రారంభించారు. దీనికి సంబంధించి జిల్లాలో 9 షాపులకు గాను మొత్తం 59 దరఖాస్తులు వచ్చాయి. పుట్టపర్తి స్టేష న్ కి సంబంధించి గెజిట్ సీరియల్ నెంబర్. 95 లోని 1 షాప్ కు 10 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో పుట్టపర్తి మండలం బీడుపల్లి గ్రామానికి చెందిన ఈడిగా శ్యామల అనే మహిళకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నిర్వహించిన లాటరీ పద్ధతి ప్రక్రియలో షాపు దక్కింది. అలాగే హిందూపురం సంబంధించి 3 షాపులకు 38 దరఖాస్తులు కాగా ఇందులో గెజిట్ నంబర్ 88 కు సంబంధించి హిందూపురం పట్టణానికి చెందిన ప్రశాంత్ గౌడ్ కు షాపు దక్కింది. 91 గెజిట్ నెంబర్ కు సంబంధించి ఈడిగ హనుమయ్య కల్లుమరి పరిగి మండలం, 92




గెజిట్ నెంబర్ కు సంబంధించి ఈడిగ రంజిత గోరంట్ల మండలం బూదిలి కి లాటరీ పద్ధతి ద్వారా షాపు దక్కింది. పెనుగొండ రూరల్ కు సంబంధించి గెజిట్ నెంబర్ 93 కు గాను ఒక షాపుకు కేవలం ఒక దరఖాస్తు వచ్చింది. ఇందులో పెనుకొండ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన ఈడిగ కుమార్ లాటరీ పద్ధతి ద్వారా షాపును దక్కించుకున్నారు. ధర్మవరం స్టేషన్ కు సంబంధించి 2 షాపులకు గాను 5 దరఖాస్తులు రాగా ఇందులో గెజిట్ సీరియల్ నెంబర్ 89కి ధర్మవరం సిద్దయ్య గుట్టకు చెందిన శ్రీశైలం పురుషోత్తం గౌడ్ లాటరీ పద్ధతి ద్వారా షాపును దక్కించుకున్నారు. అలాగే గెజిట్ నెంబర్ 94 తాడిమర్రి కి సంబంధించి ఒక షాపుకు కేవలం 1 దరఖాస్తు మాత్రమే రాగా ఇందులో ఎర్రమల భాస్కర్ గౌడ్ లాటరీ పద్ధతి ద్వారా షాపును



దక్కించుకున్నారు. కదిరికి సంబంధించి 2 షాపులకు 5 దరఖాస్తులు వచ్చాయి. గెజిట్ నెంబర్ 90 కి గాను నల్లచెరువు మండలం ఓబిచర్ల గ్రామానికి చెందిన మనోహర్ కు లాటరీ పద్ధతి ద్వారా షాపు దక్కింది. అలాగే గెజిట్ నెంబర్ 96 కు గాను ఎన్ పి కుంట మండలం మేకల చెరువుకు చెందిన ఆదిమూలం సౌజన్య లాటరీ పద్ధతి ద్వారా షాపు దక్కింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ , ఇన్చార్జ్ తాసిల్దార్ నీలకంఠారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ శాఖ మునిస్వామి , జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి గోవిందా నాయక్ , ఏ ఈ ఎస్ లు నరసింహులు , పుట్టపర్తి పట్టణ సీఐ సునీత జిల్లాలోని ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు మరియు ఉద్యోగ సిబ్బంది స్థానిక పోలీస్ అధికారులు , పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్స్ పంపిణీ

శిక్షణలను సద్వినియోగ పరచుకోవాలి శ్రీ నరసయ్య ప్రాజెక్ట్ డైరెక్టర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంకల్ప్ ప్రోగ్రాం లో భాగంగా 8 రోజుల శిక్షణా తరగతులు..

మడకశిర **(కదిలించే వార్త) ఫిబ్రవరి 10 :** స్థానిక మడకశిర లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ తరగతులను 8 రోజులు పాటు నిర్వహించడం, సంకల్ప్ ప్రోగ్రాం లో భాగంగా జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీ నరసయ్య పిడి విచ్చేసి మాట్లాడుతూ ఈ శిక్షణలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారవడానికి కావలసినటువంటి మెలకువలు, వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యాలు గురించి అలాగే మహిళలు వ్యాపారంలో రాణించటానికి కావలసినటువంటి వివిధ రకాల అనుమతులు గురించి తెలియజేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఈ ఎనిమిది రోజుల శిక్షణ కార్యక్రమంలో మార్కెట్లో డిమాండ్ ఉన్నటువంటి వ్యాపార



అవకాశాల గురించి అలాగే ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ, మార్కెట్ మెలకువలు, నిర్వహణ శక్తి సామర్థ్యం గురించి, ఖాతా పుస్తకాలు నిర్వహణ, వ్యాపారంలో పాటించవలసినటువంటి నియమ నిబంధనలు గురించి అలాగే ఉత్పత్తి సామర్థ్యము, సేల్స్ మార్కెటింగ్ పై పూర్తి సమాచారాన్ని తెలియజేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్స్ పంపిణీ చేయటం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ శ్రీనివాసులు ,మాట్లాడుతూ, ఎపి.ఎస్ ఎస్ డి సి, ఆధ్వర్యంలో కళాశాల వారి సహకారంతో జిల్లాలో ఉన్నటువంటి చదువుకొని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువకులకు, మరియు చదువుతున్న వారికీ, ఔత్సాహిక వ్యాపారవేతకు కావలసినటువంటి సూచనలు సలహాలు అలాగే వివిధ రకాల డిపార్ట్మెంట్ల నుంచి ముఖ్యంగా జిల్లా పరిశ్రమల కేంద్రం, పరిశ్రమల అనుమతులకు సంబంధించి, అలాగే బ్యాంకింగ్ రంగం సంబంధించి, స్టాండ్ అప్ ఇండియా ముద్ర లోన్స్, పీఎంఈజీపి లోన్స్, ఇతర ఎస్ ఎస్ జి లోన్ సంబంధించి మెప్మా డిపార్ట్మెంట్ వారు అలాగే డిఆర్డీఏ డిపార్ట్మెంట్ వారు సహాయ సహకారాలతో ఈ మూడు రోజుల్లో శిక్షణ పొందుతున్నటువంటి మహిళలకు పూర్తి అవగాహన కల్పించి శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్ తో పాటు బ్యాంకు రుణ సౌకర్యం కూడా కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకొని వారిని ఔత్సాహికవ్యాపారవేత్తలుగా తయారు చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరి కృష్ణ, ఉత్సాహవంతులైన యువతీ, యువకులు, గణేష్ -స్కిల్ హబ్ కోఆర్డినేటర్ , సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ప్రకాష్ రెడ్డి, గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకోండి

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక

గుంతపల్లి ఘటనను రాజకీయం చేసి మాపై నెట్టుతారా..?

మా దృష్టి అభివృద్ధి వైపు ఉంది..

మీపై వచ్చేలా చేసుకోవద్దు

మీ ఆధిపత్య పోరులోకి మా కుటుంబాన్ని ఎందుకు తీసుకొస్తారు

వ్యవస్థల్ని నిర్వీర్యం చేయడం, వాడుకోవడం గురించి మీరు చెబుతారా..

రాప్తాడు : రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. అనంతపురం నగరంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా వారు చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. కనగానపల్లి మండలం గుంతపల్లి గ్రామంలో వ్యక్తిగత కారణాలతో జరిగిన గొడవను రాజకీయం చేస్తూ.. మా కుటుంబంపై విమర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ ఘటనలో రెండు వైపుల వారికి గాయాలయ్యాయని.. దానిని మేము వైసీపీ చేసిన దాడిగా చెప్పలేదన్నారు. గతం నుంచి వారి మధ్య మనస్పర్థలు, వ్యక్తిగత కారణాలతో గొడవ పడితే తెలుగుదేశం పార్టీకి, పరిటాల కుటుంబానికి ఆపాదిస్తారా అంటూ నిలదీశారు. గత ఐదేళ్లలో మీరు ఎన్ని దాడులు చేశారో.. ఎంత మంది మీద అక్రమ కేసులు పెట్టించారో లెక్కే లేదన్నారు. పైగా పోలీసుల గురించి, పోలీస్ వ్యవస్థ గురించి ప్రకాష్ రెడ్డి మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందన్నారు. పోలీస్ వ్యవస్థతో పాటు అన్ని వ్యవస్థల్ని నాశనం చేయడంతో పాటు వాటిని మీ స్వార్థం కోసం వాడుకున్న సంగతి మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. గోరంట్ల మాధవ్ ఇప్పుడు నిద్రలేచి కబడ్దార్ అంటూ అరుస్తున్నారని సునీత ఫైర్ అయ్యారు. గతంలో మీరు చేసిన వాటి గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే



అంత బాగుంటుందన్నారు. సభ్యత, సంస్కారం ఉంది కాబట్టి చెప్పడం లేదన్నారు. గత ఐదేళ్లలో మీరు ఎన్ని అరాచకాలు, దౌర్జన్యాలు చేసినా వాటిని పట్టించుకోకుండా తాము నియోజకవర్గ అభివృద్ధి గురించి మాత్రమే దృష్టి పెట్టామన్నారు. అదే మీరు చేసిన వాటికి ప్రతీకారం తీర్చుకోవాలని ఆలోచన వచ్చినా.. లేదా మీరన్నట్టు రాజకీయంగా చూడాల్సి వస్తే ఆ కథ వేరేలా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ఆధిపత్యం కోసం ఓ వైపు ప్రకాష్ రెడ్డి, ఇంకో వైపు గోరంట్ల మాధవ్ ప్రాకులాడుతున్నారని.. వారిలో వారికే పొసగక అంతర్గత కలహాలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న సంఘటనలు జరిగితే దానికి రాజకీయాల్ని ఆపాదించుకుంటూ అమాయక కార్యకర్తల్ని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న గొడవలు జరిగినా వాటిపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా మీరు నోరు అదుపులో పెట్టుకోవాలని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు .

## అనారోగ్యంతో మరణించిన హెూంగార్డు సతీమణికి హెూంగార్డు నియామక పత్రం అందచేసిన జిల్లా ఎస్పీవిద్యాసాగర్ నాయుడు.



అన్నమయ్య జిల్లా : ఇటీవల అనారోగ్యంతో మరణించిన యం.వెంకటరమణ (హెచ్ జి 377) సతీమణి యం.రెడ్డి కుమారికి కారుణ్య నియామకం క్రింద హెూంగార్డు గా నియామక పత్రాన్ని జిల్లా జిల్లా ఎస్పీ,విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) వెంకటాద్రి, హెూంగార్డు రిజర్వ్ ఇన్స్పెక్టర్ యం. పెద్దయ్య, ఎస్బి ఇన్స్పెక్టర్ పి.రాజా రమేష్, హెూంగార్డు ఇంచార్జి హెడ్ కానిస్టేబుల్ వై. శ్రీనివాసులు, దివంగత హెూంగార్డు కుమారుడు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలారి మణిరవికి ఎమ్మెల్యే దగ్గుపాటి సత్కారం

అనంతపురంకు చెందిన మణిరవికి ఈ పదవి రావడం సంతోషంగా ఉంది

వాల్మీకి బోయల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం అర్బన్, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మణి రవి వాల్మీకిని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘనంగా సత్కరించారు. రాష్ట్ర పదవి వచ్చిన అనంతరం అనంతపురం వచ్చిన సందర్భంగా ఆయనకు అర్బన్ టిడిపి కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. టిడిపి బోయ విభాగం నాయకులతోపాటు ఇతర సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మణి రవికి పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటికి మణి రవి కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం జిల్లా వాసికి ఈ పదవి రావడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో బోయ సామాజిక వర్గం ఎక్కువగా ఉందని వారి తరఫున బలమైన వాయిస్ వినిపించడంలో మణి రవి ముందుంటారని అన్నారు. ఈ పదవికి వన్నె తెచ్చే విధంగా రవి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వాల్మీకి బోయల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందన్నారు. వారికి ఏ కష్టం వచ్చినా తనవంతుగా సాయం అందిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

## చట్ట పరిధిలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి.

-ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి.

-పోలీసు అధికారులను ఆదేశించిన, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు.



రాయచోటి, : అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ,వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్.సోమవారం ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని ఎస్పీ గారు పోలీసు అధికారులను ఆదేశించారు.



వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ గారు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని, జిల్లా ఎస్పీ శ్రీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు తెలిపారు.పీలేరు మండల పరిధిలోని తలుపుల భయారెడ్డి పల్లి నివాసి, ఎర్రగుడి రవీంద్రనాథ్ రెడ్డి, (తల్లి శకుంతలమ్మ పేరుతో ఉన్న) భూమిని, తన బంధువులు, కబ్జా చేశారని కోర్టులో కేసు నడుస్తుందని, వికలాంగుడి అయిన నన్ను వేధింపులకు గురి చేస్తున్నారని, న్యాయం చేయాలని, బాధితుడు ఎస్పీ కి ఫిర్యాదు చేశాడు, నడవలేని స్థితిలో ఉన్న రవీంద్రనాథ్ రెడ్డి దగ్గరకు నేరుగా ఎస్పీ వెళ్లి వివరాలు అడిగారు. వివరాలు తెలుసుకున్న ఎస్పీ గారు, రవీంద్రనాథ్ రెడ్డి సమస్యను చట్ట పరిధిలో పరిష్కరించాలని పీలేరు సీఐని ఆదేశించారు.

## సంపాదకీయం

# కాలచక్రంలో ఢిల్లీ రాజకీయాలు

కాలం ఎంత వేగంగా మారుతోంది! గత అయిదేళ్లతో పోలిస్తే ఇప్పుడు దేశ రాజకీయ, సామాజిక పరిస్థితుల్లో తీవ్ర మార్పులు వచ్చినట్లు కనపడుతోంది. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ లోక్‌సభలో అత్యధిక స్థానాలు సాధించింది. అయినప్పటికీ దేశంలో ప్రత్యామ్నాయ శక్తులు బలంగా ఉండేవి. విచిత్రమేమంటే 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ కేవలం 240 సీట్లు సాధించి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి వచ్చినా, ప్రత్యామ్నాయ శక్తులు రోజురోజుకూ బలహీనపడుతున్నాయి. అయిదేళ్ల క్రితం 2020 జనవరిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పౌరసత్వ చట్టంపై భారతీయ జనతా పార్టీని అత్యంత పదునైన భాషలో విమర్శించారు. భారత రాజ్యాంగ పీఠికలో ఏమి రాశారో చదివి మరీ వినిపించారు. ఆ రోజుల్లో కాంగ్రెస్ కూడా అంత బలంగా మాట్లాడేది కాదు. బీఆర్ఎస్ మాత్రమే కాదు, దేశంలో ప్రాంతీయ పార్టీలు ఎంతో కొంత బలంగా ఉన్నకాలమది. బీజేపీని ప్రాంతీయ పార్టీలే అడ్డుకుంటాయని, బీజేపీని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ విఫలమవుతోందని విమర్శలు తలెత్తుతున్న రోజులవి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, జార?ండ్, మహారాష్ట్ర, హర్యానా, పంజాబ్, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బలంగా కనిపించేవి. ఈ అయిదేళ్లలో పరిస్థితులు ఎంతో మారిపోయాయి. ఒడిషాలో 24 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజూ జనతాదళ్ అధినేత నవీన్ పట్నాయక్‌ను గద్దె దించి బీజేపీ పూర్తి మెజారిటీతో అధికారాన్ని చేజిక్కించుకుంటుందని ఎవరైనా ఊహించారా? మహారాష్ట్రలో ఒకప్పుడు శివసేనతో పొత్తు కోసం అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ ఆడ్వాణీ ఎంతగానో ప్రయత్నించి బాల్‌థాకరేను తమ వైపునకు తిప్పుకున్నారు. అదే శివసేన మోదీకి ఎదురు తిరిగి కాంగ్రెస్, ఎన్‌సీపీతో కలిసి 2019లో ప్రభుత్వం ఏర్పాటుచేసింది. అప్పుడు బీజేపీకి మహారాష్ట్రలోని 280 సీట్లలో కేవలం 105 సీట్లే దక్కాయి. అయినప్పటికీ శివసేన, ఎన్‌సీపీలను బీజేపీ చీల్చి ఆ ప్రభుత్వాన్ని పడగొట్టి, శివసేన చీలికవర్గం నేత ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుకు దోహదం చేసింది. గత ఏడాది ఎన్నికల్లో బీజేపీ స్వయంగా అత్యధిక సీట్లు సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, చీలిపోయిన ఎన్‌సీపీ, శివసేన పార్టీలు బీజేపీ పంచన చేరతాయని ఎవరు ఊహించారు? హరియాణాలో 2019లో ప్రాంతీయ పార్టీతో చేతులు కలిపి అధికారం ఏర్పాటు చేయాల్సి వచ్చిన బీజేపీ గత ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందని పలువురు రాజకీయ విశ్లేషకులు కూడా అంచనా వేయలేకపోయారు. పంజాబ్‌లో 2019 వరకు అకాలీదళ్ లేకుండా బీజేపీ ఒకనాడు పోటీ చేసే పరిస్థితులు ఉండేవి కావు. వాజపేయి, ఆడ్వాణీ ప్రయత్నాల వల్లే అకాలీదళ్ బీజేపీకి స్నేహహస్తం చాచింది. కాని ఇప్పుడు అకాలీదళ్ అంతరించి పోయే పార్టీల జాబితాలో కలిసిపోయే ప్రమాదంలో పడింది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయి, లోక్ సభలో ఒక్క సీటు కూడా సాధించలేని దుస్థితిలో పడుతుందని, తన పార్టీని జాతీయ పార్టీగా మార్చాలని కలలు కన్న కేసీఆర్ ఫాం హౌజ్‌కు పరిమితమవుతారని, ఆయన పిల్లలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటారని ఆ పార్టీ నేతలు కలలో కూడా ఊహించి ఉండరు. ఒకప్పుడు 22 మంది ఎంపీలను, 151 ఎమ్మెల్యేలను గెలిపించుకున్న వైసీపీ ఆంధ్రప్రదేశ్‌లో స్వయంకృతాపరాధాల వల్ల చిత్తుగా ఓడిపోయి మనుగడ కోసం పోరావలసి వస్తుందని, జగన్ కుడిభుజంగా గుర్తింపు పొందిన విజయసాయిరెడ్డి కూడా రాజకీయ సన్యాసం చేస్తారని ఆ పార్టీ నేతల్లో ఎవరు ఊహించారు? ఈ నేపథ్యంలో ఢిల్లీలో 2013 నుంచీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ భవిష్యత్ ఏమిటి అన్న విషయం గతంలో ఏనాడు లేని విధంగా చర్చ జరుగుతోంది. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ తర్వాత బీజేపీని ఒంటరిగా ఢీకొంటున్న నేత అరవింద్ కేజ్రీవాల్. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఢిల్లీలో బీజేపీ మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు దక్కించుకున్నా, ఆరునెలల తర్వాత 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి పూర్తి మెజారిటీ తెచ్చిపెట్టిన నేత కేజ్రీవాల్. తన పథకాల్లో ప్రజల్లో ఆదరణ లభించడంతో తనకు తిరుగులేదని భావించి ఒక దశలో ప్రధానమంత్రి పదవి కోసం కూడా కలలు కన్న కేజ్రీవాల్ ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. నాడు ఢిల్లీలో గెలుపుకోసం అమిత్ షా నిద్రాహారాలు మాని రాత్రింబగళ్లు పనిచేశారు. జామియా, జేఎన్‌యూలలో బీభత్స వాతావరణం నెలకొంది. షాహిన్ బాగ్‌లో నెలల తరబడి నిరసన ప్రదర్శనలు జరిగాయి. పౌరసత్వ చట్టం, 370 అధికరణ రద్దు, త్రిపుల్ తలాఖ్, రామమందిర నిర్మాణంపై తీవ్ర ప్రచారం జరిగింది. అయినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని తిరస్కరించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అధునాతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలు, మహిళలు బస్సెక్కితే ఉచితంగా ప్రయాణించేందుకు గులాబీ రంగు టికెట్, మొహల్లా వైద్యశాలలు.. వీటన్నిటితో ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ వైపే మొగ్గు చూపారు. కాని 2020లో వచ్చిన ఫలితాలు ఇప్పుడు పునరావృతమవుతాయని చెప్పలేని పరిస్థితి ఢిల్లీలో నెలకొంది. 2019లో మాదిరి 2024లో కూడా బీజేపీ మరోసారి మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు సాధించింది. దీన్ని బట్టి ఢిల్లీ ప్రజలు జాతీయ స్థాయిలో నరేంద్రమోదీనే ప్రధాని కావాలని ఆకాంక్షిస్తున్నారని రెండోసారి రుజువైంది. కాని అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని ఖచ్చితంగా చెప్పేందుకు ఆస్కారం లేదు. దేశంలో వివిధ ప్రాంతీయ పార్టీలను దెబ్బతీసేందుకు అనుసరించిన వైఖరినే బీజేపీ ఆమ్ ఆద్మీ పార్టీ పట్ల ప్రదర్శించినప్పటికీ, ఆమ్ ఆద్మీ పార్టీ కూడా స్వయంగా తనంతట తాను తన ప్రతిష్ఠ దిగజారిపోయే పనులు చేసిందనడంలో అతిశయోక్తి లేదు. టీఆర్ఎస్ మాదిరే ఆమ్ ఆద్మీ పార్టీ కూడా ప్రజా పోరాటం

# మిక్షర్, చిప్స్ తయారి కేంద్రం, కేటరింగ్ సర్వీస్ సెంటర్, వాటర్ ప్లాంట్ మొదలగు వంటి వ్యాపార సంస్థలపై విజిలెన్స్ అండ్ ఎంఫోర్సుమెంట్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

అనంతపురం, : అనంతపురము విజిలెన్స్ అండ్ ఎంఫోర్సుమెంట్ అధికారి అయిన శ్రీ .ప్రసాద్ వారి ఆదేశాలమేరకు విజిలెన్స్ అండ్ ఎంఫోర్సుమెంట్ అధికారులు కే.శ్రీనివాసులు యు.సద్గురుడుబీ :జె. వాసు ప్రకాష్‌బీ బి.సురేష్ కుమార్ సిబ్బంది, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తితో కలిసి అనంతపురము టౌన్,



జిల్లా నందు మిక్షర్ చిప్స్ తయారీ కేంద్రం, కేటరింగ్ సర్వీస్



సెంటర్ మరియు వాటర్ ప్లాంట్ మొదలగు వంటి ఐదు (5) వ్యాపార





సంస్థలపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో అపరిశుభ్రమైన వాతావరణము గమనించడం జరిగినది మరియు నిషేధిత ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించడం, నిబంధనలకు విరుద్ధముగా వ్యాపారము చేస్తున్నందు వలన 1965 చట్ట ప్రకారం జరిమానా మొత్తం రూ. 70,000/- విధించడమైనది జరిగినది. అదే విధముగా అపరిశుభ్రమైన వాతావరణము గురించి మెరుగు పరుచుటకై నోటీసులు జారీ చేయడం జరిగినది. ఈ విధముగా ఇతర హొటల్, తినుబండారాల మరియు ఆహార-పానియాల వ్యాపార సంస్థల యజమానులు కూడా శుభ్రత మరియు ప్రభుత్వ నిబంధనలను పాటించని యెడల వారిపై కఠినమైన చర్యలను తీసుకోబడునని హెచ్చరించడం జరిగినది.

# పోరాటాల గడ్డ.. క్రీడల అడ్డాగా మారింది

కరీంనగర్ స్పోర్ట్స్, : ఒకప్పటి పోరాటాల గడ్డ కరీంనగర్ ఇప్పుడు క్రీడల అడ్డాగా మారిందని ఇంటెలిజెన్స్ డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం సాయంత్రం రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలు ప్రారంభమయ్యాయి. ఇంటెలిజెన్స్ డీజీపీ శివధర్‌రెడ్డి క్రీడా పతాకాన్ని ఎగురవేసి, జ్యోతిని వెలిగింది పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత నిర్వహించుకుంటున్న ఈ క్రీడల్లో పాల్గొంటున్న క్రీడకారులందరికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర జట్లకు ఎంపికైన క్రీడాకారులు జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభచాటి రాష్ట్ర క్రీడా పతాకాన్ని ఎగురవేయాలన్నారు. జాతీయపోటీల్లో పతకాలు సాధించే పోలీస్ క్రీడాకారులకు మూడు లక్షల నగదు పురస్కారంతోపాటు ఉద్యోగాల్లో పదోన్నతి కల్పిస్తున్నామన్నారు. ఐజీపీ మల్టీ జోన్-1 ఎస్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక అభివృద్ధి కలుగుతుందన్నారు. స్పోర్ట్స్ ఐజీపీ ఎం రమేష్ రెడ్డి మాట్లాడుతూ నిత్య జీవితంలో క్రీడలను ఒక భాగంగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి, జగిత్యాల ఎస్పీ ఎ లక్ష్మీనారాయణ, కరీంనగర్ అడిషనల్ ఎస్పీ శుభం ప్రకాశ్, కరీంనగర్ ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మార్చ్‌ఫాస్ట్

రాష్ట్రంలోని 20 పోలీస్ జోన్ల నుంచి హాజరైన క్రీడాకారులు ప్రదర్శించిన మార్చ్‌ఫాస్ట్ అందరిని ఆకట్టుకుంది. రంగురంగుల ట్రాక్ షూట్లతో 20 జట్లుగా పోలీస్ క్రీడాకారులు అతిథులకు అందించిన చూడచక్కని గౌరవ వందనం అందరిని అలరించింది.

### క్రీడా జ్యోతిని వెలిగించిన డీజీపీ...

శనివారం నుంచి నాలుగు రోజులపాటు జరిగే ఈ క్రీడల ప్రారంభోత్సవానికి గుర్తుగా రాష్ట్ర ఇంటలిజెన్స్ డీజీపీ శివధర్ రెడ్డి క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ముందుగా జతీయస్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులు క్రీడా జ్యోతిని మైదానంలో ప్రారంభించి డీజీపీకి అందజేశారు. క్రీడాకారులు మోటార్ బైక్‌పై నిర్వహించిన క్రీడాజ్యోతి రిలే అందరిని ఆకట్టుకుంది.

### జాతీయ పోలీస్ క్రీడలే లక్ష్యంగా...

- ఎం వెంకటేష్, అంతర్జాతీయ ఖో-ఖో క్రీడాకారుడు, కరీంనగర్

గతంలో ఖోఖో క్రీడాకారుడిగా 34 జతీయస్థాయి పోటీల్లో, ఒక అంతర్జాతీయ స్థాయి ఖో-ఖో పోటీల్లో పాల్గొన్నాను. గత సంవత్సరం పోలీస్ కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరాను. ఈ సంవత్సరం రాజన్న సిరిసిల్ల జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాను. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభచాటి జాతీయస్థాయి పోటీలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాను.

రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలను ప్రతి సంవత్సరం నిర్వహించాలి...

- గుండా వీరన్న, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, టీజీఎస్పీ చెల్పాయి

గతంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలను ఈ సంవత్సరం కరీంనగర్‌లో నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. ఈ రాష్ట్రస్థాయి పోటీలను ప్రతి సంవత్సరం నిర్వహించాలి. ఈ పోటీలతో క్రీడాకారులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభ వెలుగులోకి వస్తుంది. గతంలో కబడ్డీ క్రీడల్లో పలు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభచాటాను.

### వివిధ సంస్థల్లో క్రీడా కోటాను అమలు చేయాలి

- ఉట్నూరు రోహిత్, జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు, నిజామాబాద్


రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలను కరీంనగర్‌లో నిర్వహించడం అభినందనీయం. వివిధ క్రీడల్లో జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభచాటే క్రీడాకారులకు వివిధ సంస్థల్లో క్రీడాకోటాను అమలుపరచాలి. క్రీడాకోటాను అందిస్తున్న పోలీస్, రైల్వేస్, ఆర్మీ, వివిధ సంస్థల్లో కోటా శాతాన్ని పెంచాలి.

### ప్రోత్సహాకాలను అందించాలి...

- ఎం భరత్‌చంద్ర, జాతీయ బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు, కొత్తగూడెం

ఈ సంవత్సరం రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలను నిర్వహించడం సంతోషంగా ఉంది. ప్రతి సంవత్సరం ఈ క్రీడల నిర్వహణకు కృషి చేయాలి. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభచాటే క్రీడాకారులకు

# దావోస్‌లో ఏపీ బ్రాండ్ ధగ ధగ!




రాష్ట్రం అపారమైన అవకాశాలకు గని అని, సుదూర తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, విమాన సదుపాయాలు, పోర్టులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులతో పాటు దేశంలో ఎక్కడా లేని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని దావోస్ సదస్సులో చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ఇటీవల తీసుకొచ్చిన పది పాలసీలను ఆయన తెలియజేసారు. ప్రపంచ దేశాలకు చెందిన వ్యాపార దిగ్గజాలు, వివిధ దేశాల అధినేతలు పాల్గొనే దావోస్ ఆర్థిక సదస్సు పెట్టుబడులు ఆకర్షించేందుకు అద్భుతమైన అవకాశమున్న చోటు. ఇది ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచానికి ప్రమోట్ చేసే అద్భుతమైన వేదిక కూడా. మేధావులు, సామాజిక కార్యకర్తలు, ఆర్థిక నిపుణులు, పాత్రికేయులు పాల్గొనే అతి కీలకమైన సమావేశం అది. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం రాష్ట్రంలో పెట్టుబడులు సాధనే లక్ష్యంగా దావోస్‌లో వివిధ వ్యాపార దిగ్గజాలతో వరుస భేటీలయ్యారు ముఖ్యమంత్రి చంద్రబాబు. రాష్ట్రానికి వీలైనన్ని పరిశ్రమలు తీసుకురావడమే లక్ష్యంగా, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచానికి ప్రమోట్ చేసి రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వివరించారు. భారీ పెట్టుబడులను ఆకర్షించి పారిశ్రామికీకరణను కొత్త పుంతలు తొక్కించేందుకు, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక, వ్యాపార దిగ్గజాలను ఒప్పించి రాష్ట్రానికి రప్పించడానికి భగీరథ ప్రయత్నం చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేష్. రాష్ట్రం పెట్టుబడులకు అత్యంత అనుకూల ప్రదేశమని ప్రపంచ దేశాలకు చాటి చెప్పేందుకు ప్రతిష్ఠాత్మకమైన ప్రపంచ ఆర్థిక ఫోరాన్ని చంద్రబాబు వేదికగా చేసుకున్నారు. ఏపీ అపారమైన అవకాశాల గని అని, వ్యవసాయ ఉత్పత్తులు, 1,053 కిలోమీటర్ల సుదూర తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, విమాన సదుపాయాలు, పోర్టులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని, దేశంలో మరెక్కడా లేని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేసే సంస్థలకు 15 రోజుల్లో అన్ని అనుమతులు మంజూరు చేసేందుకు ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ప్రత్యేక వ్యవస్థను సిద్ధం చేస్తామని పెట్టుబడిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం ఇటీవల తీసుకొచ్చిన పది పాలసీలను దావోస్ వేదికగా ఆయన తెలియజేసారు. 74 ఏళ్ల వయస్సులో దావోస్‌లో గడ్డ కట్టే చలిలోనూ పర్యటించి దేశాధినేతలతోను, బిల్‌గేట్స్ నుంచి టాటా గ్రూపు చంద్రశేఖరన్, తదితర వ్యాపార దిగ్గజాలతో సమావేశమవుతూ ఐటీ నుంచి ఏఐ వరకు, విస్తృతంగా పెట్టుబడుల వేట సాగించారు చంద్రబాబు. మాజీ సీఎం జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో దావోస్ సదస్సులో ఆంధ్రప్రదేశ్ అడ్రస్ గల్లంతు అయి రాష్ట్రం నుంచి దావోస్‌లో ప్రాతినిధ్యమే లేకుండా పోయింది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం మాట దేవుడెరుగు. ఉన్న కంపెనీలను వెళ్లగొట్టడమే పనిగా జగన్ ప్రభుత్వం అనుసరించిన నిరంకుశ విధానాలు, కొత్త పెట్టుబడులకు ఉన్న అవకాశాలను దూరం చేశాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన మొదటి దావోస్ సదస్సులో మళ్లీ ఏపీ బ్రాండ్ ధగ ధగ లాడింది. రాష్ట్రానికి పెట్టుబడులను, కంపెనీలను ఆకర్షించే లక్ష్యంతో దావోస్ పెవిలియన్లలో వరస సమావేశాలతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ విరామం లేకుండా గడిపారు. గ్రీన్, క్లీన్ ఎనర్జీకి ఏపీ గమ్యస్థానంగా మారిన తీరును దిగ్గజ కంపెనీలకు చెప్పి, సానుకూల స్పందనను రాబట్టారు. హైడ్రోజన్ హబ్, డేటా సెంటర్లు, గూగుల్ క్లౌడ్ విస్తరణ, వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు పరిశ్రమ హోదా, ఇలా రాష్ట్రాభివృద్ధిని కొత్త పుంతలు తొక్కిస్తున్న విధానాన్ని దావోస్ వేదికపై ప్రపంచ ప్రతినిధులకు పరిచయం చేశారు. స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ యాజమాన్యాలతో చంద్రబాబు బృందం వరుస సమావేశాలు నిర్వహించింది. రాష్ట్రంలో రీసెర్చి సెంటర్ ఏర్పాటుకు స్విస్‌మెన్ సంస్థ ముందుకొచ్చింది. ఇన్నోవేషన్ హబ్‌లు, ఇంక్యుబేటర్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. అడ్వాన్స్‌డ్ కోటింగ్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటుకు ఓర్లికాన్ మొగ్గుచూపింది. ఏఐ సెంటర్ల ఏర్పాటుపైనా ఆసక్తిని చూపింది. అడ్వాన్స్‌డ్ సీలింగ్ సొల్యూషన్ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేయాలని ఆంగ్స్ ఫిస్టర్ సంస్థను చంద్రబాబు కోరగా, ఆ సంస్థ సానుకూలత వ్యక్తం చేసింది. రీసెర్చి టెక్స్‌టైల్ యూనిట్ ఏర్పాటుకు స్విస్ టెక్స్‌టైల్స్ కంపెనీ ముందుకొచ్చింది. ప్రపంచంలోనే అదిపెద్ద సముద్రయాన రంగ సంస్థ మార్స్క్... ఏపీలోని సముద్రతీరం పట్ల ఆసక్తి చూపి త్వరలోనే పర్యటనకు వస్తామని హామీ ఇచ్చింది. విశాఖ, తిరుపతిలో కార్యకలాపాలను ప్రారంభించాలన్న చంద్రబాబు ఆహ్వానానికి సిస్కో సానుకూలంగా స్పందించింది. తిరుపతి, విశాఖలో సెమికండక్టర్ యూనిట్లను స్థాపించే విషయమై త్వరలో నిర్ణయం తెలుపుతామని దక్షిణ కొరియాకు చెందిన ఎల్జీ కెమ్ సంస్థ సీఈవో పిన్‌హక్ చియోబ్ తెలిపారు. కార్ల్స్‌బెర్గ్ గ్రూప్ రాష్ట్రంలో పండ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు సానుకూలత ప్రదర్శించింది. విశాఖ, అమరావతిలో గూగుల్ డిజైన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరగా, గూగుల్ క్లౌడ్ సీఈవో కురియన్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రాన్ని పెట్రోలియం హబ్‌గా మార్చే దిశలో భాగస్వాములమవుతామని పెట్రోనాస్ సంస్థ తెలిపింది. రాష్ట్రంలో పెప్సికో ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు చైర్మన్ స్టీవెన్ కెహో సంసిద్ధత వ్యక్తం చేశారు. ఆరోగ్య, విద్యారంగాల్లో కొత్త ఆవిష్కరణలకు ఏపీని కేంద్రంగా మార్చే అంశాన్ని మిలిండా గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌ను కలిసి చంద్రబాబు చర్చించారు. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ డయాగ్నోస్టిక్స్‌ను నెలకొల్పేందుకూ, ఏఐ వర్సిటీ ఏర్పాటు చేసేందుకు బిల్‌గేట్స్ సమ్మతి తెలిపారు. యువతకు బంగారు బాటలు వెయ్యాలని దావోస్‌లో పెట్టుబడుల కోసం వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలయ్యారు ఐటీ మంత్రి లోకేష్. యువతకు ఉపాధి అవకాశాల్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో నాలుగు రోజులు విరామం లేకుండా దావోస్‌లో పర్యటించి పలువురు పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులు, సీఈఓలతో వరుసగా సమావేశమయ్యారు. కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్‌తో మంత్రి లోకేష్ సమావేశం అయి ఏపీని ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన రంగంలో డీప్ టెక్ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం అనే విషయాన్ని స్పష్టం చేశారు. విశాఖ, విజయవాడ, తిరుపతి నగరాల్లో 22 లక్షల చదరపు అడుగుల కోవర్కింగ్ స్థలం అందుబాటులో ఉంది. కాగ్నిజెంట్ వృద్ధి వ్యూహాలు, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం లాంటి ద్వితీయశ్రేణి నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించమని లోకేష్ కోరగా, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు రవికుమార్. సంస్థలో పనిచేస్తున్న 80వేల మంది ఉద్యోగులను టైర్%-%1, టైర్%-%2 నగరాలకు మార్చేందుకు ప్రణాళికలు ప్రకటించాం. గ్లోబల్ స్కిల్ ఇనీషియేటివ్‌లో భాగంగా జెనరేటివ్ ఏఐ అధునాతన సాంకేతిక నైపుణ్యాల్లో 10 లక్షల మందికి సాధికారత కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అట్లాగే విద్యారంగంలో ప్రపంచస్థాయి శిక్షణకు సహకరించాలని

# కేజ్రీవాల్‌కు దెబ్బ మీద దెబ్బ




ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కాంలో అరెస్టైన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కు కోర్టుల్లో వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఈడీ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపించారు."కేజీవాల్ బెయిల్ని వ్యతిరేకించేందుకు తమకు సరైన అవకాశం లభించలేదు. మా వాదనలు వినిపించే సరిపడా సమయమూ ఇవ్వలేదు. ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై స్టే విధించాలి. మా పిటిషన్ పై అత్యవసర చర్యలు చేపట్టాలి..." అని కోరారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఈ స్టే ఇచ్చింది.ట్రయల్ కోర్టులో విచారణ కార్యకలాపాలను కూడా నిలిపివేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుధీర్ కుమార్ జైన్, జస్టిస్ రవీందర్ దూదేజాలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. బెయిల్ ను సవాల్ చేస్తూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్ ను తాము విచారించే వరకు ట్రయల్ కోర్టు ఆదేశాలు అమలు కావని తెలిపింది. విచారణ పూర్తయ్యే వరకూ ఢిల్లీ సీఎం కేజీవాల్ జైలులోనే ఉండాల్సి ఉంటుంది. వాస్తవానికి శుక్రవారం కేజీవాల్ తీహార్ జైలు నుంచి విడుదల కావాల్సి ఉంది. ఈలోగా ఈడీ పిటిషన్ సాక్షులను వేయడం దానికనుగుణంగా హైకోర్టును స్టే ఇవ్వడంతో సీన్ రివర్స్ అయింది.మూడు నెలల కిందట అరెస్టయిన కేజ్రీవాల్ కు రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ.లక్ష వ్యక్తిగత పూచీకత్తును సమర్పించాలని, దర్యాప్తునకు ఆటంకం కలిగించొద్దని, విచారణకు సహకరించాలని, ప్రభావితం చేయొద్దని, పిలిచినపుడు కోర్టుకు రావాలని పలు షరతులు విధించింది. ఐతే.. 48 గంటల పాటు బెయిల్ ఆర్డర్ ను నిలిపివేయాలని ఈడీ విజ్ఞప్తి చేసింది.

# ఆల్కహాల్ తాగేటప్పుడు ఈ ఆహారాలను తింటే బెటర్, మద్యం వల్ల కలిగే చెడు ప్రభావాలు కాస్త తగ్గుతాయి

ఆల్కహాల్ తాగడం ఇప్పుడు ఫ్యాషన్ అయిపోయింది. ఆఫీస్ పార్టీలు, ఇంట్లోని వేడుకల్లో ఇప్పుడు ఆల్కహాల్ డ్రింకులు కనిపిస్తున్నాయి. వారాంతం కోసం ఎంతోమంది ఎదురుచూసేది ఈ ఆల్కహాల్ కోసమే.అయితే మద్యం తాగడం వల్ల శరీరం పై ఎన్నో ప్రతికూల ప్రభావాలు పడతాయి. దీన్ని మితంగా తాగితేనే మంచిది. అధికంగా సేవిస్తే మాత్రం కొన్ని రోజుల్లోనే అవయవాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. అయితే ఆల్కహాల్ తినేటప్పుడు కొన్ని రకాల ఆహారాలను జతగా తినడం వల్ల శరీరం ఆల్కహాల్ శోషించుకోవడానికి నెమ్మదించేలా చేయొచ్చు. అలాగే రక్త ప్రవాహంలోకి ఆల్కహాల్ చేరడానికి నెమ్మదింప జేయచ్చు. హ్యాంగోవర్, మత్తు వంటివి ఈ ఆహారాలు అడ్డుకుంటాయి. దీన్ని బట్టి ఆల్కహాల్‌తో పాటు లేదా ఆల్కహాల్ తాగిన వెంటనే తినాల్సిన ఆహారాలు ఏమిటో తెలుసుకోండి.

**తృణధాన్యాలుజి..**

తృణధాన్యాలు అంటే హెూల్ వీట్ బ్రెడ్, బ్రౌన్ రైస్, క్వినోవా, వోట్స్ వంటి వాటితో చేసిన స్నాక్స్ ను మద్యంతో పాటు జతగా పెట్టుకోండి. ఇవి సంక్లిష్ట కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటాయి. కాబట్టి రక్త ప్రవాహంలోకి గ్లూకోజ్ ఒకేసారి విడుదల కాకుండా అడ్డుకుంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉండటం చాలా ముఖ్యం. ఎందుకంటే ఆల్కహాల్ తాగిన తర్వాత మైకం, అలసట, మానసిక కల్లోలం వస్తాయి. వాటిని తట్టుకునే శక్తి ఈ తృణధాన్యాలు ఇస్తాయి. తృణధాన్యాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఆల్కహాల్ శోషణను కూడా నెమ్మదించేలా చేస్తుంది.

**లీన్ ప్రోటీన్లు ఉంటే ఆహారం..**



లీన్ ప్రోటీన్లు చికెన్, చేపలు, బీన్స్, చిక్కుళ్ళు వంటి వాటిలో ఉంటాయి. ఈ లీన్ ప్రోటీన్లు ఉండే ఆహారాన్ని తినడం వల్ల మద్యం శోషణ శరీరంలో మందగిస్తుంది. ప్రోటీన్లు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి ఆల్కహాల్ మీ రక్త ప్రవాహంలోకి ఒకసారి చేరే అవకాశం ఉండదు. ఇది రక్తంలో ఆల్కహాల్ గాఢతను నిరోధించడంలో సహాయపడుతుంది. మత్తు రాకుండా అడ్డుకుంటుంది.

**అవకాడో..**

మద్యపానం చేసిన తర్వాత ఒక అవకాడో పండును తింటే మంచిది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. కొవ్వులు జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. కాబట్టి ఇది ఆల్కహాల్ శోషించుకునే రేటును శరీరంలో తగ్గిస్తుంది. మద్యపానం వల్ల మెదడు ఆలోచన తీరు క్షీణిస్తుంది. అలా జరగకుండా అవకాడో అడ్డుకుంటుంది.

**బెర్రీ పండ్లు...**

ఆల్కహాల్ తాగిన వెంటనే స్ట్రాబెర్రీలు, నారింజ, ద్రాక్ష పండ్లు వంటివి తినాలి. లేదా పాలకూర, కాలే వంటి ఆకుకూరలతో చేసిన ఆహారాలను తినాలి. ఇలా చేయడం వల్ల వాటిలో ఉండే విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో చేరుతాయి. ఆల్కహాల్ వల్ల శరీరంలో కలిగే ఆక్సీకరణ ఒత్తిడిని ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఆల్కహాల్ వల్ల మూత్ర విసర్జన పెరుగుతుంది. దీంతో శరీరంలో ఎలక్ట్రోలైట్లను కోల్పోతుంది. వాటిని తిరిగి నింపడంలో ఈ ఆహారం ముందుంటుంది.

**నట్స్‌జి..**

బాదం, జీడిపప్పులు, వాల్నట్స్, చియా సీడ్స్ వంటివన్నీ కూడా మద్యంతో పాటు జతగా తింటే ఎంతో మంచిది. వాటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి ఆల్కహాల్ శోషణను మందగించేలా చేస్తాయి. మెగ్నీషియం వంటి అవసరమైన పోషకాలను అందిస్తాయి. ఇవి కండరాల తిమ్మిరిన నివారించి నిద్ర పట్టేలా చేస్తాయి.

**కోడిగుడ్లుజి..**


గుడ్లు అధిక నాణ్యత గల ప్రోటీన్‌ను కలిగి ఉంటాయి. సిస్టీన్ వంటి అమైనో ఆమ్లాలను కలిగి ఉంటాయి. కాబట్టి ఆల్కహాల్ తాగేటప్పుడు కోడిగుడ్లను తినడం వల్ల ఆల్కహాల్ వల్ల విడుదలయ్యే విషపూరితమైన ఎసిటాల్డిహైడ్‌ను విచ్ఛిన్నం చేయడంలో కోడిగుడ్డులోని అమైనో ఆమ్లాలు సహాయపడతాయి. అలాగే కాలేయాన్ని కాపాడతాయి. హాంగోవర్ల తీవ్రతను తగ్గిస్తాయి.

# అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ చేసిన ఆచార్య లక్ష్మీకాంత్ కన్నుమూత



అయోధ్యలోని రామాలయంలో బాల రాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆచార్య లక్ష్మీకాంత్ దీక్షిత్ (90) వారణాసిలో కన్నుమూశారు. నేడు(శనివారం) మణికర్ణికా ఘాట్‌లో ఆచార్య లక్ష్మీకాంత్ భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.ఆచార్య లక్ష్మీకాంత్ మృతి చెందారనే వార్త తెలియగానే కాశీ, అయోధ్యలలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ ఏడాది జనవరిలో అయోధ్యలో జరిగిన బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ దీక్షిత్ కీలక పాత్ర పోషించారు. ఆయన ఆధ్వర్యంలో పూజాదికాలు జరిగాయి. ఆయన కుటుంబం తరతరాలుగా కాశీలో ఉంటోంది.లక్ష్మీకాంత్ వారణాసిలోని సంగ్వేద కళాశాలలో సీనియర్ ఉపాధ్యాయునిగా పనిచేశారు. ఈ కళాశాలను కాశీ రాజు స్థాపించారు. లక్ష్మీకాంత్ దీక్షిత్ ప్రముఖ యజుర్వేద పండితులలో ఒకనిగా పేరుగాంచారు. హిందువులు ఆచరించే పూజా విధానాలపై ఆయనకు లోతైన అవగాహన ఉంది. తన మేనమామ గణేష్ దీక్షిత్ దగ్గర లక్ష్మీకాంత్ వేదాలు అభ్యసించారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు షాక్ ఇక ఆ నిబంధన తప్పనిసరి



నిత్యం ఆలస్యంగా ఆఫీసుకు వెళ్లే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ షాక్ ఇచ్చింది. కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం సీనియర్ అధికారులతో సహా ఉద్యోగులందరూ తప్పనిసరిగా 9.15లోపే బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని స్పష్టం చేసిం ది.ఆలస్యంగా వచ్చే వారిని గాడిలో పెట్టేందుకు ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. అయితే 15 నిమిషాల ఆలస్యాన్ని(గ్రేస్ పీరియడ్) కేంద్రం అనుమతించింది. కొత్త రూల్ ప్రకారం ఉద్యోగులు.. ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విధుల్లో ఉండాలి. ఉదయం 15 నిమిషాలు గ్రేస్ పీరియడ్ సదుపాయం ఉంటుంది. ఉద్యోగి 15 నిమిషాలయినా ఆఫీస్‌కి రాకపోతే దాన్ని హాఫ్ డే సెలవుగా పరిగణిస్తారు.అయితే నెలలో రెండు రోజులకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉంటుంది. రెండు రోజులకు మించి గ్రేస్ పీరియడ్ తర్వాత ఆఫీస్‌కు వస్తే.. అదనంగా ఆలస్యం చేసే ఒక్కోరోజు హాఫ్ డే వేతనంలో కోత విధించనున్నారు. అయితే ఉద్యోగికి ఉంటే వాటి నుంచి హాఫ్ డే సెలవును మినహాయించనున్నారు.క్యాజువల్ సెలవులు లేకపోతే ఎర్న్‌డ్ లీవుల నుంచి తగ్గించనున్నారు. అవి కూడా లేకపోతే శాలరీలో కోత విధించనున్నారు. ఆలస్యంగా వచ్చే వాళ్లతోపాటు త్వరగా ఆఫీస్ నుంచి వెళ్లిపోయే వాళ్లకు కూడా ఈ నియమం వర్తిస్తుంది. ఈ అంశంపై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆఫీసులో పని ఎక్కువగా ఉన్న రోజుల్లో అదనంగా 3-4 గంటలు పని చేస్తున్నామని.. దానికి తమకు అదనంగా డబ్బులు చెల్లించట్లేదు కదా అని అంటున్నారు.

# తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షము పడే అవకాశం



తెలుగు రాష్ట్రాల సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాల జాబితాను వాతావరణ శాఖ విడుదల చేసింది.భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.గోవా, మహారాష్ట్ర, కేరళ, గుజరాత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు,రాజస్థాన్, మధ్యప్రదేశ్ మరియు ఛత్తీస్‌గఢ్‌తో సహా రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. ఇక వెస్ట్ బెంగాల్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, అస్సాం, మేఘాలయ,త్రిపుర, బీహార్, ఒడిశా, జార?ండ్, యూపీలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. అలాగే అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ స్పష్టం చేసింది.

# ఆ వార్తలు నమ్మొద్దు: టీటీడీ



- హైదరాబాద్: తిరుమలలో శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ ధర రూ.300 నుంచి రూ.200కి లడ్డూ ధర రూ.50 నుంచి రూ.25కి తగ్గిస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రచారం జరుగుతోంది. దీనిపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) స్పందించింది. ధరలు తగ్గించినట్టు వస్తున్న వార్తల్లో నిజంలేదని స్పష్టం చేసింది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ ధర రూ.300, లడ్డూ ధర రూ.50లో ఎలాంటి మార్పు లేదని టీటీడీ ఓ ప్రకటనలో పేర్కొంది. అటు, ప్రత్యేక ప్రవేశ దర్శనం కోసం దళారీలను నమ్మి మోసపోవద్దని భక్తులకు విజ్ఞప్తి చేసింది. భక్తులను మోసం చేసే దళారీలపై టీటీడీ విజిలెన్స్ విభాగం కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేసింది.

# క్వశ్చన్ పేపర్ లీక్ చేసిన ఛానెళ్లపై టెలిగ్రాం కొరడా




నీట్ 2024 పేపర్ లీక్ వ్యవహారంతో పాటు యూజీసీ నెట్ పరీక్ష రద్దు కావడం లాంటి పరిణామాలు దేశంలో తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఆ పరీక్ష మంగళవారం జరగ్గా..దానికి రెండు రోజుల ముందే పరీక్షా పత్రం లీక్ అయింది.. ఆ వెంటనే ఎన్‌క్రిప్టెడ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో అమ్మకానికి ఉంచారని సీబీఐ ప్రాథమిక విచారణలో తేలింది. దీనిపై ఓ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం టెలిగ్రాం రియాక్ట్ అయింది. పేపర్ లీక్‌తో ప్రమేయం ఉన్న ఛానెళ్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఓ జాతీయ మీడియాకు తెలిపింది.


**లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ స్థానాల్లో పోటీ చేశాం.. కానీ ఇప్పుడు కుదరదు..!**

ఇక, పరీక్ష పత్రాలకు సంబంధించి అనధికారిక సమాచారాన్ని వ్యాప్తి చేసిన ఛానెళ్లను బ్లాక్ చేసినట్లు టెలిగ్రాం తెలిపింది. దేశ చట్టాలకు లోబడి, దర్యాప్తునకు సహకరిస్తున్నామని పేర్కొంది. పేపర్ లీకేజీ వ్యవహారంలో ఈ సోషల్ మీడియా సంస్థపైనా చాలా విమర్శలు రావడంతో తాజాగా స్పందించింది. దాంట్లో లీక్ అయిన పేపర్ అసలు పత్రంతో సరిపోలిందని ఇప్పటికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సైతం వెల్లడించారు.

**తెలంగాణలో నీట్ హీట్.. అరవింద్ కుమార్ ఇళ్లు ముట్టడి..**

కాగా, యూజీసీ నెట్2024 అక్రమాలపై సీబీఐ విచారణ కొనసాగుతుంది. త్వరలో నెట్ పరీక్ష కొత్త డేట్ ప్రకటిస్తామని వెల్లడించింది. యూజీసీ నెట్ పరీక్షకు దాదాపు 11 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌నకు అర్హత సాధించడానికి, పీహెచ్‌డీల్లో ప్రవేశాలకు, యూనివర్సిటీలు, కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకాలకు అర్హత సాధించడానికి ఈ ఎక్జామ్ ను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది.

# పర్యాటకులకు తమిళనాడు వాతావరణ శాఖ హెచ్చరిక..



నీలగిరి జిల్లా, కోయంబత్తూరు జిల్లాలోని ఘాట్ ప్రాంతాల్లో శనివారం ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఆరెంజ్ అలర్ట్ రైలు, రోడ్డు మరియు వాయు మార్గాల ద్వారా రవాణాను ప్రభావితం చేసే అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులను సూచిస్తుంది.వాతావరణ సంస్థ అనేక ఇతర జిల్లాలకు ఎల్లో హెచ్చరికను కూడా జారీ చేసింది."కన్యాకుమారి జిల్లా, తిరుప్పూర్, దిండిగల్, తేని, తెన్కాసి, తిరునల్వేలి జిల్లాల్లోని ఘాట్ ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది" అని ప్రకటనలో పేర్కొంది. చెన్నై ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని అంచనా వేసింది. సాయంత్రం మరియు రాత్రి సమయంలో కొన్ని ప్రాంతాల్లో ఉరుములు మరియు మెరుపులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రత 36లీ, కనిష్ట ఉష్ణోగ్రత 25-26 మధ్య ఉండే అవకాశం ఉంది. రాణిపేట, వేలూరు జిల్లాల్లో పిడుగులు పడుతున్నాయి.బలమైన పశ్చిమ గాలులతో, అవి చెన్నైకి దక్షిణంగా తీరానికి చేరుకోవచ్చని, 'చెన్నై రైన్స్'తో వాతావరణ బ్లాగర్ మాట్లాడుతూ, బెంగళూరు మరియు వెల్లూరు మధ్య పశ్చిమాన తుఫానులు వచ్చే అవకాశం ఉన్నందున, చెన్నైకి తరువాత వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాటిని గమనించాలని ప్రజలను కోరారు.మరో బ్లాగర్ (తమిళనాడు వెదర్‌మ్యాన్), కేరళ మరియు కర్ణాటకలలో రుతుపవనాలు పుంజుకుంటాయని, అలాగే నీలగిరి, వాల్పరై, కన్యాకుమారి ప్రాంతాలలోని ఘాట్ ప్రాంతాలలో కూడా రుతుపవనాలు పుంజుకుంటాయని చెప్పారు. ఈ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు.జూన్ 22/23 నుండి జూన్ 28/29 వరకు మున్నార్, ఇడుక్కి, వాయనాడ్, కొడగు, చిక్కమగళూరు, షిమోగా, నీలగిరిలోని గూడలూర్-పండలూరు ప్రాంతాలు, వాల్పరై, కేరళ మరియు కర్ణాటక తీర ప్రాంతాలలోని పర్యాటక ప్రదేశాలకు వెళ్లవద్దని వాతావరణ శాఖ అధికారులు పర్యాటకులను హెచ్చరించారు.

# ఏపీ మంత్రివర్గ భేటీ - వాలంటీర్లు, అమరావతిపై కీలక నిర్ణయం..!!



ఏపీలో కొత్త ప్రభుత్వ తొలి మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఇందు కోసం ఈ నెల 24న ముహూర్తం ఖరారైంది. రాష్ట్రంలో పాలన ప్రారంభించిన కూటమి కీలక అంశాల పైన ఈ భేటీలో నిర్ణయాలు తీసుకోనున్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు..తొలి ప్రాధాన్యత అంశాలు..పాలనా పరంగా తీసుకోవాల్సిన నిర్ణయాల పైన చర్చించనున్నారు. ప్రధానంగా అమరావతి రాజధాని అంశంతో పాటుగా.. వాలంటీర్ల అంశం లో వ్యవహరించాల్సిన విధానం పైన నిర్ణయం జరగనుంది.

**తొలి భేటీలో**

ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలి సారిగా మంత్రివర్గం సమావేశం అవుతోంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవం, అమరావతి లో పర్యటించారు. ఈ రెండు కొత్త ప్రభుత్వానికి ప్రాధాన్యత అంశాలుగా ఉన్నాయి. ఇక..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు పైన కసరత్తు ప్రారంభం అయింది. అందులో భాగంగా పెన్షన్లను రూ 4 వేలకు పెంచుతూ సీఎం చంద్రబాబు ఇప్పటికే సంతకాలు చేసారు. అయితే, పెన్షన్ల పంపిణీ లో వాలంటీర్లను కొనసాగించాలా..ప్రత్యామ్నాయ మార్గాల్లో ముందుకు వెళ్లాలా అనేది నిర్ణయం తీసుకోనున్నారు.

**కీలక అంశాలపై చర్చ**

ఎన్నికల సమయంలో రాజీనామా చేసిన వాలంటీర్లు సైతం తిరిగి తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. కొత్త వాలంటీర్ల భర్తీ విధానంలో అనుసరించాల్సిన విధానం పైన చర్చించనున్నారు. అదే విధంగా గతంలో పని చేసిన వారిని కొనసాగించాలా వద్దా అనే అంశం పై తుది నిర్ణయం జరిగే అవకాశం ఉంది. దీంతో పాటుగా అమరావతి విషయంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలనే దాని పైన మంత్రివర్గంలో చర్చించనున్నారు. ముందుగా సుప్రీంకోర్టులో గత ప్రభుత్వం అమరావతికి అనుకూలంగా హైకోర్టు ఇచ్చిన తీర్పు పైన అప్పీల్ కు వెళ్లింది. ఆ కేసు విచారణలో ఉంది. దీని పైన న్యాయపరంగా ఏం చేయాలో ఈ సమావేశంలో నిర్ణయించనున్నారు.

**భవిష్యత్ కార్యాచరణ**

రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితి గురించి కేబినెట్ భేటీలో మంత్రులకు ప్రత్యేకంగా వివరించనున్నారు. రాష్ట్రంలోని ఆర్థిక స్థితి గతులు, అమరావతి, పోలవరం పైన శ్వేత పత్రాల విడుదలకు ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశంలో ప్రభుత్వం కాల పరిమితితో తమ ప్రాధాన్యతా అంశాలను ఖరారు చేయనుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు సంబంధించి ఏ విధంగా ముందుకు వెళ్లే అంశం పైన చర్చించే ఛాన్స్ కనిపిస్తోంది. దీంతో.. కూటమి ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

## 4 గంటలు ఆలస్యంగా

# విశాఖసికింద్రాబాద్ వందేభారత్




విశాఖ నుంచి సికింద్రాబాద్ వెళ్లాల్సి న వందేభారత్ ఎక్స్ ప్రెస్ 4 గంటలు ఆలస్యంగా ప్రారం భం కానుంది. షెడ్యూల్ ప్రకారం ఉదయం 5.45 గంటలకు ట్రైన్ విశాఖ నుంచి బయల్దే రాలి. కానీ సి-9 కోచ్‌లో సాంకేతిక లోపం కారణంగా ఉ.10 గంటలకు ట్రైన్ బయల్దేరనుందని అధికారులు తెలిపారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. నాలుగు గంటలు ఆలస్యం కావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.విశాఖ- సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజు ఉదయం 5.45 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరుతుంది. మధ్యాహ్నం 2.15 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది. తిరిగి సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి రాత్రి 11:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

# యూట్యూబ్ కొత్త ఫీచర్.. డీప్‌ఫేక్ వీడియోలకు గుడ్‌బై




ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రాజ్యమేలుతున్న తరుణంలో దాదాపు అన్ని రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. అయితే కొంతమంది ఈ టెక్నాలజీని డీప్‌ఫేక్ వీడియోలను సృష్టించడానికి ఉపయోగించి దుర్వినియోగం చేస్తున్నారు.దీనికి సాధారణ ప్రజలు మాత్రమే కాకుండా సెలబ్రిటీలు కూడా బలైపోతున్నారు.సోషల్ మీడియాలో నెటిజన్లను ఆకర్షించడానికి కొంతమంది తప్పుడు వీడియోలను క్రియేట్ చేసి పోస్ట్ చేస్తున్నారు. ఈ వీడియోలు చూడటానికి అసలైన వీడియోల మాదిరిగానే ఉండటం వల్ల, అసలైన వీడియో ఏది? నకిలీ వీడియో ఏది, అని గుర్తించడం చాలా కష్టమైపోయింది. ఇలాంటి వాటిని పరిష్కరించడానికి యూట్యూబ్ చర్యలు తీసుకుంటోంది, ఇందులో భాగంగానే కొత్త ఫీచర్స్ పరిచయం చేస్తోంది.ఒక వ్యక్తి అనుమతి లేకుండా వారి ఫోటోలను గానీ, వారి వాయిస్ గానీ ఉపయోగించి వీడియో క్రియేట్ చేసి యూట్యూబ్‌లో అప్లోడ్ చేస్తే వాటిపైన రిపోర్ట్ చేయవచ్చు. అంతే కాకుండా ఏఐను ఉపయోగించి కంటెంట్ క్రియేట్ చేసేవారు తప్పకుండా ఆ విషయాన్ని యూజర్లకు తెలియజేయాలని యూట్యూబ్ పేర్కొంది.ఏఐను ఉపయోగించి డీప్‌ఫేక్ వీడియోలను క్రియేట్ చేస్తే.. యూజర్ల రిపోర్ట్ మేరకు యూట్యూబ్ దాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఆ కంటెంట్ డిలీట్ చేస్తుంది. ఈ విధంగా డీప్‌ఫేక్ వీడియోలను పూర్తిగా రూపుమాపే అవకాశం ఉంది. దీంతో డీప్‌ఫేక్ భయానికి లోనయ్యేవారు నిశ్చింతగా ఉండవచ్చు. యూజర్ల భద్రతే ప్రధానంగా భావించిన యూట్యూబ్ ఈ నిర్ణయం తీసుకుంది.

# చైనా కుండపోత వర్షాలు..



హైదరాబాద్: చైనాను మరోసారి వరదలు ముంచెత్తాయి. కుం డపోత వర్షాల కాం ఖంగా దక్షిణ చైనాలో వరదలు పోటె త్తాయి. భారీ వర్షాలకు కొం డచరియలు విరిగి పడుతున్నాయి.పలు చోట్ల భారీగా చెట్లు నేలకూలాయి. ఇళ్లు ధ్వంసమయ్యాయి. ప్రధాన రహదారులు ఎక్కడికక్కడ కొట్టుకుపోయాయి. ఈ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది.గ్వాంగ్డాంగ్ ప్రావిన్స్లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో 47 మంది ప్రాణాలు కోల్పోయినట్లు చైనా మీడియా వెల్లడించింది. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడినట్లు పేర్కొంది. ఈ జల విలయంతో భారీగా పంట నష్టం వాటిల్లింది. చాలా చోట్ల రోడ్లు కొట్టుకుపోయాయి.విద్యుత్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల వరద ప్రవాహానికి కార్లు కొట్టుకుపోయాయి. వరదల కారణంగా అప్రమత్తమైన అధికారులు రంగంలోకి దిగారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ వరదలకు భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు చైనా మీడియా వెల్లడించింది.

## గడ్డం రాజగోపాల్ యాదవ్ అకాల మరణం పై హరీష్ బాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు



ధర్మవరం: శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం బీజేపీ నాయకులు, సామాజికవేత్త గడ్డం రాజగోపాల్ యాదవ్ అకాల మరణం అత్యంత బాధాకరమని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరిష్ బాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గడ్డం రాజగోపాల్ యాదవ్ ప్రజా సేవలో అంకితభావంతో పనిచేసిన గొప్ప వ్యక్తి. వారి మరణం అనిహితమైన లోటు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని, కుటుంబసభ్యులకు ఆ భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని మనసారా ప్రార్థిస్తున్నాను, అని హరీష్ బాబు అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు రాజగోపాల్ యాదవ్ సేవలను స్మరించుకున్నారు.

## హిందువులందరూ ఐక్యముతో మెలిగినప్పుడే విజయాలు చేరుతాయి.. మైసూరు దత్తపీఠ ఉత్తర పీఠాధిపతి శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ.



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం రాష్ట్రములో ఉన్న హిందువులందరూ కూడా ఐక్యమత్యంతో మెలిగినప్పుడే విజయాలు చేకూరుతాయని మైసూర్ దత్తపీఠ, ఉత్తర పీఠాధిపతి శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణములోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయములో నిర్వహిస్తున్న అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలకు వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, దత్త స్వామి, పద్మావతి విగ్రహాలకు పూజలు ప్రత్యేకంగా నిర్వహించారు. అనంతరం భక్తాదులకు దైవాను గ్రహం పట్ల పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల క్రితం ఈ గుడిలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ను ప్రతిష్టించడం జరిగిందని తెలిపారు. నిత్య, వారోత్సవ, మాసోస్తావా, పక్షి వస్తావా, వార్షికోత్సవం, బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్న ఈ ఆలయ అర్చకులకు, కమిటీ వారికి ప్రత్యేక అభినందన తెలుపుతూ, దైవ సంకల్పం అందరికీ ఉండాలని వారు ఆశీస్సులను అందజేశారు. అంతేకాకుండా వైకుంఠ ఏకాదశి కార్యక్రమం వేలాదిమంది భక్తాదులు దర్శనం చేసుకోవడం, గోశాల ఉండడం, సామాజిక, ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిత్యం జరగడం శుభదాయకమని తెలిపారు. హిందూ దేవాలయాలపై దాడులు జరగడం బాధాకరమని, ప్రతి హిందువు ఇటువంటి దాడులు భవిష్యత్తులో జరగకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత అందరిమీద వద్దని తెలిపారు. దైవానుగ్రహం లేనిదే మానవ ప్రయత్నం లేదు అని తెలిపా. హిందువులందరూ కూడా ఆలయాలకు రక్షణగా ఉంటూ సేవలను అందించాలని తెలిపారు. ప్రతి హిందువు ప్రశ్నించే ప్రభావం ఉన్నప్పుడే హిందూ



దేవాలయాలు రక్షణ బాటలో నడుస్తాయని తెలిపారు. ఇక పాత, జీర్ణోద్ధరణ ఆలయాలు, పురాతన ఆలయాలు కాపాడుకోవాలని వారు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో కొన్ని పుణ్యక్షేత్రాలను అన్య మతస్తులు ఉద్యోగులుగా ఉండడం సబబు కాదని, భక్తి ఉన్నవారే అక్కడ ఉద్యోగం చేస్తూ సేవలు అందించినప్పుడే సార్థకం అవుతుందని తెలిపారు. ఆలయాలు బాగుండాలంటే ధర్మం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. తదుపరి అర్చకులను, కమిటీ వారిని స్వామి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ యూత్ కమిటీ మేటికల బాల, శంకరప్ప స్వామి, సాగ శ్రీనివాసులు, ఆలయ కమిటీ మెటీకల కులాయప్ప, దత్త శివ, శంకర సంజీవులు, బిల్లే నాగప్ప, గుద్దిటి రామాంజనేయులు, సాగా సురేష్, అర్చకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సంద రాఘవ :తారక్ చేయూత ట్రస్ట్ సభ్యులు



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని స్థానిక 22వ వార్డు సిద్దయ్య గుట్ట లో చంద్రశేఖర్ అనే అతను మరణించాడు తండ్రి చనిపోయాడు అమ్మ రామలక్ష్మి కూలీనాలి చేసుకొని కుటుంబాన్ని నెట్టుకోస్తుంది ఉన్న కొడుకు మరణించాడు అంత్యక్రియలు నిర్వహించడానికి ఇబ్బంది పడుతున్న విషయం మా తారక్ చేయూత ట్రస్ట్ దృష్టికి వచ్చింది ఈ విషయం ధర్మవరం తెలుగుదేశం పార్టీ నాయకులు అందరి వాడు సంద రాఘవ అన్నకు విషయం తెలియజేయగా రాఘవ వెంటనే స్పందించి చంద్రశేఖర్ అంత్యక్రియలకు 8000వేల రూపాయలు మా తారక్ చేయూత ట్రస్ట్ కి అందజేయగా ట్రస్ట్ సభ్యులు చంద్రశేఖర్ అమ్మ రామలక్ష్మి కి అందజేశారు ఈ కార్యక్రమంలో తారక్ చేయూత ట్రస్ట్ ప్రెసిడెంట్ అంకె రామాంజినేయులు, వైస్ ప్రెసిడెంట్ వెంకీ, సెక్రెటరీ రమేష్, ట్రెజరర్ ముత్యాలు, ప్రధాన కార్యదర్శి తూకరం, తదితరులు పాల్గొన్నారు

## కదిరి నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులుగా పూల ప్రకాష్ రెడ్డి నియామకం






కదిరి : శ్రీ సత్య జిల్లా కదిరి నియోజకవర్గం లో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యార్రపురెడ్డి సురేంద్ర రెడ్డి ఆదేశాల కదిరి నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులుగా పూల ప్రకాష్ రెడ్డి ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పూల ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రెడ్లలో ఎంతోమంది మహానుభావులు ఉన్నారు భారతదేశ మొట్టమొదటి స్వతంత్ర సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దానకర్ణుడు వెంగల్ రెడ్డి విశ్వ కవి యోగి వేమారెడ్డి నాయకురాలు నాగమ్మ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇలాంటి ఎంతో ఎంతో మంది మహానుభావులు ఉన్న రెడ్డి కమ్యూనిటీలో పుట్టడం ఆ జన్మజన్మల అదృష్టం అలాంటి రెడ్డి కమ్యూనిటీకి నన్ను కదిరి నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులుగా గా నియమిం చినందుకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను. నేను ఈ భాధ్యతను గౌరవంగా స్వీకరిస్తూ రెడ్డికుటుంబసభ్యులకు నావంతు సహాయ సహకారాలు అందిస్తూ, సొసైటీ నియమ నిబంధనలకు కట్టుబడి. రెడ్డి జాతికి సేవ చేస్తాను అని చెప్పడం జరిగింది. పూల ప్రకాష్ రెడ్డిని కదిరి నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీలత రెడ్డి కాలవ జాతీయ కన్వీనర్ వెంగల్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కోశాధికారి శివ నాగిరెడ్డి, హర్షం వ్యక్తం చేశారు. వాటిలో భాగంగాసభ్యత్వం కొరకు 9704093708 నెంబర్ను సంప్రదించగలరు తెలియజేశారు.

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



పామిడి : పామిడి (ప్రజా సమాచార్)మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో సోమవారం ప్రభుత్వం ఆద్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రంను ప్రారంభించి నట్లు మండల వ్యవసాయాధికారి డి.లీలా వసుంధర ఒక ప్రత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.వంద కిలోల(క్వింటాల్) కందులు7,550 రూపాయల ప్రకారం మార్క్ సీడ్ అధికారులు కొనుగోలు చేస్తారని ఆమె తెలిపారు.గత ఏడాది 2024 ఖరీఫ్ కంది పంట సాగు చేసిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు పంట కోత అనంతరం తేమ 12శాతం కంటే తక్కువ ఉండేటట్లు చూసుకోవాలన్నారు.మండలవ్యాప్తంగా ఇప్పటి వరకు 214మంది రైతులు సంబంధిత పంట రిజిస్ట్రేషన్లు చేయించుకొన్నారని, మరిన్ని వివరాలు సమాచారం కావాలంటే రైతు సేవా కేంద్రాల్లోకి వెళ్లి తెలుసు కోవాలని ఎఓ లీలా వసుంధర పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కంది పంట సాగు చేసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుశీలమ్మ ఉప మండలాధ్యక్షుడు కాయల మహేష్, టిడిపి మండల కన్వీనర్ ముసలిరెడ్డి బొల్లు శ్రీనివాసులరెడ్డి జింకలసంజీవ పెరమసానిరామాంజనేయులు రమణ శివశంకర్ సోమనాథ్ రెడ్డి ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్ ఎంఎఓ శ్రీనివాసులు,ఎంపిఇఓ రామాంజనేయులు వన్నూరు, మోహన్ కృష్ణ, పవన్ కళ్యాణ్, రాజు హరి రఘునాథ్ రెడ్డి,బాబాఫకృద్దీన్, బాషా, కూటమి నాయకులు కార్యకర్తలు తదితర నాయకులు కార్యకర్తలు శ్రేణులు రైతులు పాల్గొన్నారు.

# వైసిపి నుంచి బిజెపి లోకి పరువులు చేరిక


ధర్మవరం ప్రజలకు ఏ కష్టం వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉంటాం

ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాం

శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి

మంత్రి సత్య కుమార్ కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు





ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని 30 వార్డు కు చెందిన వైసిపి నేత కుంచపు నారప్ప తన అనుచరులతో కలిసి సోమవారం బిజెపిలో చేరారు మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయం ఇంచార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ స్వామి నారప్పకు కండువా కప్పి పార్టీలోకి సాధారణ ఆహ్వానించారు అనంతరం సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి సమావేశంలో మాట్లాడుతూ ధర్మవరం ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడే పార్టీ మతాలకు అతీతంగా కులాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తున్నటువంటి పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే అన్నారు. అదేవిధంగా మధ్యప్రదేశ్ హర్యానా తర్వాత 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ గెలవడం జరిగింది అని తెలిపారు.ఐతే ఆమ్ ఆద్మీ పార్టీ ఒక స్వచ్ఛమైన పార్టీ అవినీతి లేని పార్టీ అని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి 10 సంవత్సరాలుగా ఢిల్లీలో పార్టీ రాజ్యమేలారు ఆమ్ ఆద్మీ పార్టీ ఒకవైపు ఇంటర్నల్ గా కాంగ్రెస్ పార్టీతో అంట కాగుతూ బయటికి మాత్రం మేము ఒక్కడినే స్వచ్ఛమైన పాలన అందిస్తామని చెప్పి ఎన్నికల ముందు నరేంద్ర మోడీ కె ఛాలెంజ్ చేశారు నరేంద్ర మోడీ మీరు పది జన్మలెత్తిన ఢిల్లీలో నా స్థానాన్ని కదిలించలేరు అని ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి ఒక ఎమ్మెల్యే ని కూడా ఓడించలేరని ఛాలెంజ్ చేశారు అయితే మరసటి రోజు నరేంద్ర మోడీ సమావేశంలో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఢిల్లీలో ఏర్పాటు కాబోతుందని అని చెప్పారు అని వారు తెలిపారు.ఢిల్లీలో అనేక స్థానాల్లో దాదాపు 12 స్థానాల్లో మైనార్టీస్ ఎక్కువగా ఉన్నటువంటి స్థానాల్లో ఈరోజు భారతీయ జనతా పార్టీ గెలవగలిగిందని ఆనందం వ్యక్తం చేశారు.అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా డబల్ ఇంజన్ సర్కార్ అలయన్స్ లో కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తుందని గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో వేల కోట్ల నిధులు దుర్వినియోగం అయ్యాయని పోలవరానికి ఇచ్చిన నిధులన్నీ కావచ్చు లేక హాస్పిటల్ కి కావచ్చు లేక మెడికల్ కాలేజ్ కావచ్చు ఇచ్చిన నిధులన్నీ పక్కదారి మళ్లించారు అని అవన్నీ కూడా వైసీపీ నాయకుల జేబుల్లోకి వెళ్ళాయని జిల్లా ఇంచార్జ్ జిఎం శేఖర్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి, మంత్రి కార్యాలయ సిబ్బంది,ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్ర,సాకే ఓబులేసు ,డోల రాజారెడ్డి,రూరల్ అధ్యక్షులు గోట్లురు చంద్ర,తాడిమర్రి మండల అధ్యక్షుడు దేవర రాము, బత్తలపల్లి అధ్యక్షుడు ఆకులేటి భాస్కర, బిజెపి నాయకురాలు లీలావతి, జింక రామాంజనేయులు, బోయ పెద్దలింగమయ్య బ్రదర్స్, బిజెపి నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్,అంగజల రాజు, బిజెపి మహిళా నాయకురాలు, మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ గుడి హుండీ దొంగతన కేసులో..

ముగ్గురు నిందితులు అరెస్ట్.

ఒక బైకు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం.

దొంగిలించిన సొత్తు స్వాధీనం

రూ.1,70,712 నగదు స్వాధీనం..

వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి. హేమంత్ కుమార్.



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం ఈనెల మూడవ తేదీ రాత్రిరామగిరి మండలం, నసనకోట గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు హుండీ దొంగతనం జరిపారు. ఈ సంఘటన లో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేస్తూ , వారి నుండి ఒక మోటార్ సైకిల్, మూడు సెల్ ఫోన్లు 1,70,000 712 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ వెల్లడించారు. అనంతరం వారు కార్యాలయంలో విలేకరుల సిఐ శ్రీధర్ తో కలిసి డి.ఎస్.పి ఈ కేసు వివరాలను మీడియాకు తెలిపారు. ఈనెల నాలుగవ తేదీ ఆలయ ఈవో ద్వారా ఫిర్యాదు తీసుకోవడం జరిగిందన్నారు. ఎస్సై సుధాకర్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకుని, విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు అని తెలిపారు. ధర్మవరం డీఎస్పీ పర్యవేక్షణలో రామగిరి సీఐ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దర్యాప్తు ప్రక్రియన- ఫింగర్ప్రింటింగ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో కేసును పరిశీలించడం జరిగిందన్నారు- సీసీటీవీ ఫుటేజ్ సేకరించి, సాంకేతిక ఆధారాలను విశ్లేషించడం జరిగిందన్నారు. ఫోరెన్సిక్ ఇంటెలిజెన్స్ కు సమాచారం సేకరించారు అని తెలిపారు. తదుపరి ఈ దొంగతనం కేసు పై ప్రత్యేక దర్యాప్తు చేపట్టి పోలీసులు నిందితులను కర్ణాటక సరిహద్దు వద్ద ఉన్న సమాచారాన్ని అందుకున్న పోలీసులు ఎం.సి. పల్లి క్రాస్ వద్ద ముగ్గురు దొంగలను అరెస్టు చేయడంతో పాటు వారు దొంగలించిన సొత్తును స్వాధీన పరచుకోవడం జరిగిందన్నారు. ఇందులో వివిధ నాణ్యాలు ను మొత్తం రూ. 1,70,217/- తో పాటు వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇంఇందులో- ఒక నాగభరణం మూడు స్వామివారి తొడుగులు (దాదాపు 30,000/- విలువ) ,అరుదైనఒక క్వార్టర్ డాలర్ నాణెం , ఒక కువైట్ నాణెం , ఒక అన్నా నాణెం ఒక 2 అన్నా నాణెం , ఒక చిన్న బంగారు ముక్కుపుడక స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.రామగిరి పోలీస్ బృందం వేగంగా, సమర్థంగా వ్యవహరించడం వల్ల ఈ కేసు విజయవంతంగా ఛేదించబడింది అని తెలిపారు. నిందితులను న్యాయస్థానానికి హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించగా, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది అని అన్నారు.ఈ చోరీ కేసును చాకచక్యగా టెక్నాలజీ సాంకేతికపరంగా నిందితుల ఆచూకీ కనుగొని, అరెస్టు చేయడంలో కీలకంగా వ్యవహరించిన రామగిరి సీఐ శ్రీధర్ ,ఎస్సై సుధాకర్ యాదవ్, సిబ్బంది సుబ్రహ్మణ్యం, బాలకృష్ణ, సాగర్ బాబు, హర్షవర్ధన్ రాజు ,దామోదర్, వెంకటేష్, రాజప్ప ,శేఖర్, వేణుగోపాల్ రెడ్డి లను జిల్లా ఎస్పీ అభినందిస్తూ రివార్డులు ప్రకటించారు.

# శ్రీకాకుళం జిల్లా పోలీస్.

డ్రగ్స్ వినియోగం వలన కలిగి అనర్థాల పై వినూత్న రీతిలో అవగాహన కల్పించిన జె ఆర్ పురం పోలీసులు

నిర్లక్ష్యం డ్రైవింగ్ తోనే ప్రమాదాలు జరుగుతాయి.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు.

కమ్మ సిగాడం జాతర మహోత్సవములు విచ్చేసిన అశేష జనావాహనికి సంకల్పం పేరిట మత్తు పదార్థాల వినియోగం రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై విన్నూత్న రీతిలో అవగాహన కల్పించిన జేఆర్ పురం సర్కిల్ సీఐ ఎం అవతారం.







శ్రీకాకుళం : నిర్లక్ష్యం డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం తో ప్రమాదాలు జరిగి అనేకమంది మరణించడం జరుగుతుందని జె ఆర్ పురం సీఐ ఎం అవతారం తెలిపారు. ఫిబ్రవరి 7 8 9 తేదీలలో జేఆర్ పురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల కమ్మ సిగడాం గ్రామంలో మూడు రోజులు పాటు జరిగిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా విచ్చేసిన సుమారు 50 వేల మంది జనావాహనికి ప్రతి రోజు సంకల్పం పేరిట మత్తు పదార్థాల వినియోగం, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ఎల్.ఈ.డి ప్రదర్శన ద్వారా జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి గారు ఆదేశాల మేరకు విన్నూత్న రీతిలో ప్రజలకు జేఆర్ పురం సర్కిల్ సీఐ ఎం అవతారం కల్పించారు. ఈ మేరకు గురువారం ఎచ్చెర్ల పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించిన సంఘటన విషయాన్ని ప్రదర్శించి మత్తు పదార్థాలు వినియోగం, నిర్లక్ష్యం డ్రైవింగ్ వల్లన ఇలాంటి విషాదకరమైన సంఘటనలు జరుగుతాయి అని తెలియజేయడంతో వీక్షికులు చెల్లించి జేర్ పురం సీఐ వినూత్న రీతిలో కల్పించిన అవగాహన కార్యక్రమం ఎంతగానో ప్రత్యేక ఆకర్షణగా నిలవడమే కాకుండా సమాజంలో ముఖ్యంగా యువతకు ఇలాంటి




సృజనాత్మకమైన, సందేశాత్మకమైన అవగాహన కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని విచ్చేసిన ప్రజలు ప్రతి ఒక్కరు హర్షాన్ని వ్యక్తం చేశారు. కావున యువత ఎవరు మత్తు పదార్థాలకు సేవించి వాహనాలు నడపరాదని సీఐ కోరారు.ప్రమాదాలు జరిగి మరణించడమే కాకుండా ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు తీరని లోటు చేసిన వారు అవుతారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదుని యువతను సీఐ ఎం అవతారం కోరారు. సంకల్పం , డ్రగ్స్ వద్దు బ్రో పేరిట మత్తుపదార్థుల వినియోగం వలన కలిగే అనర్థాలు, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా జరిగే ప్రమాదాలు వాటి దుష్ప్రభావాలు గురించి తెలియజేసి ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ హెల్మెట్ ప్రతి ఒక్కరు ధరించాలని సూచించారు. నిర్లక్ష్యం ద్వారా జరిగే ప్రమాదంలో మరణిస్తే కుటుంబాన్ని శోక సముద్రంలో మిగిల్చి తల్లిదండ్రులను అనాధలు చేసిన వారు అవుతారుని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని కోరారు. జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సంకల్పం పేరట ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో క్షేత్ర స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు .చెడు వ్యసనాలకు బానిసై యువత భగవంతుడిచ్చిన అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా సిఐ కోరారు. జిల్లా పోలీస్ యంత్రాంగం అనేక అవగాహన కార్యక్రమంలో ద్వారా యువతను సన్మార్గం నడిపించి వారిలో చైతన్య తీసుకున్నందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని కావున పోలీసు వారు తెలియజేసిన సూచనలు జాగ్రత్తలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు

## నులిపురుగు నివారణ మాత్రలు తప్పక వేసుకోవాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



కొత్తూరు,శ్రీకాకుళం జిల్లా : పిల్లలందరూ నులిపురుగుల నిర్మూలనకు మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. సోమవారం మెట్టురులోని జెడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారితో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2-19 సంవత్సరాల వయసు లోపల ఉన్న విద్యార్థులందరూ ఒక అల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని, మాత్రల వలన ఏ విధమైన ఇబ్బందులు ఉండవని, ఒకవేళ ఏవైనా ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎవరైనా స్కూల్ కి రాకపోతే వారికి మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లాలో 4 లక్షల 47 వేల మంది పిల్లలు ఉన్నట్టు, పిల్లలందరూ అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, నులిపురుగుల వలన రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఉంటాయని చెప్పారు. రాబోయే రోజుల్లో ఎండలు అధికంగా ఉంటాయని అందరూ తరచూ మంచినీరు త్రాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. కృష్ణమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వి. బాలమురళి కృష్ణ, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ మేరి కాథరిన్,



ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వెంకట్, డి.పి.ఎం.ఓ. వాన సురేష్, పి.హెచ్.సి. వైద్యాధికారులు, ప్రోగ్రామ్ మేనేజర్ దోమ అప్పలనాయుడు, జిల్లా ఎవిడెన్స్ సెల్ అబ్జర్వర్ నాగేశ్వరరావు, హెల్త్ ఎద్యుకేటర్ మోహిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 12వ తేదీ కలెక్టరేట్ ఎదుట జరిగే రైతుల నిరసనను జయప్రదం చేయండి



కడప జిల్లా మైదుకూరు : కడప జిల్లా రైతు సేవా సమితి పిలుపు మేరకు ఈనెల 3వ తేదీ నుండి జిల్లాలోని వివిధ ఎమ్మార్వో కార్యాలయంలో నిరసన వినతి పత్రాల అనంతరం ఈనెల 12వ తేదీ కడప కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు ఎదుర్కొంటున్న ఈ క్రింది సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలియజేసే నిరసన అనంతరం కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేసే కార్యక్రమంలో జిల్లాలోని రైతు సేవా సమితి సభ్యులు రైతు శ్రేయోభిలాషులు ప్రజా సంఘాల వారు పాల్గొన్న జయప్రదం చేయాలని రైతు సేవా సమితి సభ్యులతో కలిసి మైదుకూరులో రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ రైతులను కోరారు సమస్యలు కృష్ణానది యాజమాన్య బో ర్డ్ కార్యాలయాన్ని కర్నూల్లో ఏర్పాటు చేయాలి కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో రైతు భరోసాగా రైతులకు ఇస్తమన్న 20,000 వేల రూపాయల హామీని అమలు చేసి రైతులను ఆదుకోవాలి సంవత్సరాల తరబడి జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులైన తెలుగు గంగ రాజోలి హంద్రీనీవా ప్రాజెక్టులను పూర్తి చేసి ఆయకట్టు రైతులకు నీరందివ్వాలి జిల్లాలో మండలాలలో రైతులు ఎదుర్కొనుచున్న వివిధ రకాల సమస్యలు పరిష్కరించి రైతులను ఆదుకోవాలి ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు పట్టణ శాఖ అధ్యక్షులు కే రామ్మోహన్ సీనియర్ రైతులు పిండి మిషన్ సుబ్బరాయుడు నాగరాజు షామీర్ భాష ఏపీ అభివృద్ధి వేదిక నాయకులు నాగరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com